

జన కేతనం
పాడేరు...తీరే వేరు
16 మంది అభ్యర్థులు దాటితే రెండో బ్యాలెట్ యూనిట్
నాడు గ్రామాభ్యుదయం నేడు వ్యక్తిగతం...
మునిసిపల్ చైర్మన్ నుంచి ఎమ్మెల్యే
8లో



టీడీపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీగా వెళ్తున్న శ్రీభరత్, నాయకులు, కార్యకర్తలు

నామినేషన్ల సందడి

4వ రోజు 27 దాఖలు

- పార్లమెంటుకు ఐదు, అసెంబ్లీ సెగ్మెంట్లకు 22 నామినేషన్లు
- టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, వైసీపీ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ నామినేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి):


విశాఖ పార్లమెంటు స్థానానికి సోమవారం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున ఎం.శ్రీభరత్, ఆయన భార్య తేజస్విని ఒక్కొక్క సెట్, వైసీపీ తరపున బొత్స ఝాన్సీ మూడు సెట్లు, ఆమె కుమార్తె అనూష ఒక సెట్, సమాజ్‌వాదీ పార్టీ నుంచి జాలాది విజయ ఒక సెట్ నామినేషన్లు సమర్పించారు. ఇక జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు 22 మంది 28 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. భీమిలి సెగ్మెంట్‌కు బీఎస్పీ తరపున బాగం గోపాలరావు, స్వతంత్ర అభ్యర్థిగా నందికోళ్ల సత్య, కాంగ్రెస్ తరపున అడ్డాల స్వప్న, అడ్డాల వర్మరాజు ఒక్కొక్క సెట్, తూర్పు నియోజకవర్గానికి టీడీపీ తరపున వెలగపూడి రామకృష్ణబాబు, ఆయన సతీమణి సుజన మరోసారి ఒక్కొక్క సెట్, భారత చైతన్య యువజన పార్టీ తరపున యడ్ల వేణుగోపాలకృష్ణ, ఇండిపెండెంట్‌గా ఎ.రమణి ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దక్షిణ నియోజకవర్గానికి స్వతంత్రులుగా ఎల్.తారకరాం, కె.శ్రీదేవి ఒక్కొక్క సెట్, కె.ఈశ్వరరావు మూడు సెట్లు, బీఎస్పీ నుంచి కె.రాము రెండు సెట్లు, విశాఖ ఉత్తర నియోజకవర్గానికి బీఎస్పీ తరపున పెద్దాడ కనకమహాలక్ష్మి రెండు సెట్లు, జాతీయ జనసేన పార్టీ నుంచి పి.జగదీష్, స్వతంత్ర అభ్యర్థులుగా ముమ్మనేని సరోజిని, ఎలమంచిలి సాహితీ, పశ్చిమ నియోజకవర్గానికి స్వతంత్ర్య అభ్యర్థిగా శివ చాణక్య దొర, గాజువాకకు స్వతంత్ర అభ్యర్థులుగా కాండ్రేగుల ఆదినారాయణ, బీఎస్పీ నుంచి ఎస్.అప్పారావు, సీపీఎం నుంచి ఎం.జగ్గునాయుడు ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. పెందుర్తి నియోజక వర్గానికి నేషనలిస్టు జనశక్తి పార్టీ తరపున ఏలూరు వెంకటరమణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థినిగా ఈత రోజా ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు.



కలెక్టర్ మల్లికార్జునకు నామినేషన్ పత్రం అందజేస్తున్న శ్రీభరత్

శ్రీభరత్ నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన శ్రేణులు -11లో

టెన్త్‌లో 91.15% పాస్



గత ఏడాదితో పోల్చితే ఉత్తీర్ణతా శాతం పెరిగినా రాష్ట్ర స్థాయిలో దిగజారిన జిల్లా ర్యాంకు



షేక్ ఫరీదా
596 మార్కులు



హర్షిత
596 మార్కులు



రిషిత శ్రీ
595 మార్కులు

- గత ఏడాది తృతీయ స్థానం, ఈసారి 8...
- ఫలితాల్లో బాలికలదే పైచేయి..
- పరీక్షలకు 28,299 మంది హాజరు, 25,794 మంది ఉత్తీర్ణత
- 21,998 మందికి ప్రథమ శ్రేణి
- ఎయిడెడ్ పాఠశాలల్లో 86.86%,
- మునిసిపల్ స్కూళ్లలో 80.83%, ప్రభుత్వ పాఠశాలల్లో 70 %
- అత్యధికంగా 597 మార్కులు సాధించిన విద్యార్థి



మరిపిన మణికంఠ
597 మార్కులు



ప్రణతి
594 మార్కులు



పీలి నారాయణ నిఖిలేష్
593 మార్కులు



ప్రవల్లిక
592 మార్కులు

విశాఖపట్నం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి):

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశాఖ జిల్లా వెనుకబడింది. గత ఏడాది 82.68 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో విశాఖ జిల్లా మూడో స్థానాన్ని సాధించింది. ఈ ఏడాది 91.15 శాతం ఉత్తీర్ణత సాధించినప్పటికీ ఎనిమిదో స్థానానికి పరిమితమైంది.

ఈ ఏడాది మార్చి నెలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లా నుంచి మొత్తం 28,299 మంది హాజరుకాగా, 25,794 మంది (91.15 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 14,932 మందికి గాను 13,449 మంది (90.07 శాతం), బాలికలు 13,367 మందికి గాను 12,345 మంది (92.35 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా బాలురు కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో 21,998 మంది ప్రథమ శ్రేణిలో, 2,620 మంది ద్వితీయ శ్రేణిలో, 1,176 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. జిల్లావ్యాప్తంగా 137 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి.

పెరుగుతున్న ఉత్తీర్ణత శాతం

పదో తరగతిలో గడిచిన మూడేళ్లుగా జిల్లా ఉత్తీర్ణతా శాతం పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో 73.11 శాతం, 2022-23 విద్యా ... మిగతా 6వ పేజీలో



ఎస్.తనుశ్రీ
592 మార్కులు



తాడి గ్రామం

తాడి తరలింపుపై మీనమేషాలు

- పాదయాత్రలోనే జగన్ హామీ...
- రెండేళ్ల క్రితం మరొకసారి...
- కానీ నేటికీ కార్యరూపం దాల్చని వైనం
- ఎన్నికల బహిష్కరణకు గ్రామస్థుల నిర్ణయం

పరవాడ, ఏప్రిల్ 22: ఫార్మా కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామాన్ని నెల రోజుల్లో తరలిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2022 ఏప్రిల్ 28న సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో హామీ ఇచ్చారు. అయితే రెండేళ్లు అవుతున్నా గ్రామం తరలింపునకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. కాలుష్యం నుంచి తమకు ఉపశమనం కల్పిస్తామన్న హామీని వైసీపీ పాలకులు నెరవేర్చనందుకు నిరసనగా వచ్చే నెలలో జరగనున్న ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి 'తాడి' గ్రామాన్ని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తరలిస్తానని పాదయాత్ర సమయంలోనే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి ఉన్నారు.

తమ గ్రామాన్ని తరలించాలని తాడి గ్రామస్థులు గత 15 ఏళ్లుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం తాడి గ్రామం తరలింపుపై 2019 ఫిబ్రవరిలో జీవో (నంబరు 28) విడుదల చేసింది. అందుకు రూ.50 కోట్లు విడుదల చేసింది. ప్రత్యామ్నాయంగా పెదముషిడివాడలో లేఅవుట్ అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామం తరలింపుపై మీనమేషాలు లెక్కిస్తోంది.

కోల్ యార్డులన్నీ ఖాళీ..!

స్టీల్‌ప్లాంటులో గత 33 ఏళ్లలో ఇదే తొలిసారి

- ప్లాంటులో ఉక్కు ఉత్పత్తికి తీవ్ర విఘాతం
- గంగవరం పోర్టులో ఆగిన 3.09లక్షల టన్నుల కోల్



స్టీల్‌ప్లాంటులో ఖాళీ అయిపోయిన కోల్ యార్డులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

అసలే ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్.. బొగ్గు కొరత కారణంగా ఉత్పత్తికి విలవిల్లాడుతోంది. అదానీ గంగవరం పోర్టులో 12 రోజులుగా జరుగుతున్న సమ్మె వల్ల కన్వేయర్ బెల్ట్ ద్వారా రావలసిన ముడి పదార్థాలన్నీ ఆగిపోవడంతో స్టీల్‌ప్లాంటులోని కోల్ యార్డులన్నీ ఖాళీ అయిపోయాయి.

- కార్మికుల సమ్మెతో ఉక్కు కర్మాగారానికి చేరని వైనం
- స్పందించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- నెలకు 360 కోట్లు పన్నులు కడుతున్నా చులకనే

ఆర్థిక వనరులకు ఇబ్బంది పడుతున్న స్టీల్‌ప్లాంటు యాజమాన్యం ఉద్యోగులకు జీతాలు ఆపి మరీ ఆస్ట్రేలియా నుంచి మూడు దఫాలుగా నౌకల ద్వారా కోల్‌ను దిగుమతి చేసుకుంది. అయితే 3.09 లక్షల టన్నుల కోల్, మరో 60 వేల టన్నుల డోలమైట్ గంగవరం పోర్టులోనే ఉండిపోయింది. వాటిని కన్వేయర్ బెల్ట్ ద్వారా స్టీల్‌ప్లాంటుకు పంపాల్సి ఉండగా, పోర్టులో కార్మికుల సమ్మె ఫలితంగా ఆ నిల్వలు అక్కడే ఉండిపోయాయి. దాంతో ప్లాంటులో ఉత్పత్తికి తీవ్ర విఘాతం ఏర్పడింది. ఇప్పటికిప్పుడు డబ్బులు పెట్టి బహిరంగ మార్కెట్‌లో అవసరమైనవి సమకూర్చుకునే శక్తి లేకపోవడంతో ఇతర ప్రభుత్వ రంగ సంస్థలైన సెయిల్, ఎన్ఎండీసీలను అభ్యర్థించి 8వేల టన్నుల కోల్‌ను సమకూర్చుకుంది. మరో రెండు నౌకల ద్వారా 75 వేల టన్నుల చొప్పున బొగ్గు విదేశాల నుంచి రాగా ఆ నౌకలను గంగవరం నుంచి విశాఖ పోర్టుకు తరలించి, అక్కడి నుంచి ర్యాక్‌లు, రోడ్డు మార్గాన తెప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.



ప్లాంటు యథాస్థితికి రావాలని కోరుతూ సోమవారం చండీయాగం నిర్వహిస్తున్న దృశ్యం

యథాస్థితికి రావాలని కోరుతూ చండీయాగం

స్టీల్‌ప్లాంటులో బొగ్గును నిల్వ చేసుకోవడానికి, వచ్చిన బొగ్గును వివిధ విభాగాలకు తరలించడానికి యాభై ఎకరాల విస్తీర్ణంలో ఎనిమిది కోల్ యార్డులు, భారీ క్రేన్లు ఉన్నాయి. ఆ యార్డులు బొగ్గు కుప్పలతో నిండిపోయి, క్రేన్ ఆపరేషన్లతో నిత్యం సందడిగా ఉండేవి. అలాంటి ప్రాంతం ఇప్పుడు బోసిపోయింది. యార్డుల్లో కింద మట్టి కనపడేలా బొగ్గును ఊడ్చేసి మరీ వాడుతున్నారు. గత 35 ఏళ్లలో ఏనాడూ ఇలా ఖాళీ యార్డులు చూడలేదని ఉద్యోగులు, కార్మికులు చెబుతున్నారు. ప్లాంటు యథాస్థితికి రావాలని కోరుతూ కార్మిక సంఘాలు సోమవారం ఇక్కడ చండీయాగం నిర్వహించాయి. ఇలాంటి పూజలు చేయడం కూడా ఇదే తొలిసారి.

ప్రతి వేయి కోట్లలో రూ.180 కోట్ల పన్నులు

స్టీల్ ప్లాంటు ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.25 వేల కోట్లకు పైగానే టర్నోవర్ చేస్తుంది. సగటున నెలకు ఎంత లేదన్నా రూ.2 వేల కోట్ల ఉత్పత్తులు విక్రయిస్తుంది. ఇలా అమ్మిన ప్రతి వేయి కోట్లపై కేంద్రానికి 9 శాతం, ... మిగతా 6వ పేజీలో



నాయుడుతోటలో ఆదివారం జగన్ రోడ్‌షో (ఫైల్ ఫొటో)

వైసీపీలో కలవరం

ముఖ్యమంత్రి, పార్టీ అధినేత రోడ్‌షో చప్పగా సాగడంతో అభ్యర్థుల్లో ఆందోళన

- ఆసాంతం అభివాదాలు, నమస్కారాలే
- ఒక్కచోట కూడా ప్రసంగించలేదు
- కనీసం అభ్యర్థులనైనా ప్రజలకు పరిచయం చేయలేదని అసంతృప్తి
- మిగతా ప్రాంతాలకు భిన్నంగా నగరంలో ప్రచారం
- ప్రజల నుంచి ఆశించిన స్పందన లేకపోవడమే కారణమనే అభిప్రాయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం నగరంలో నిర్వహించిన రోడ్‌షో చప్పగా సాగడంతో ఆ పార్టీ నేతలు, అభ్యర్థులు నిరాశకు గురయ్యారు. రోడ్‌షో ఆసాంతం అభివాదాలు/నమస్కారాలతోనే సీఎం జగన్ ముగించేశారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ముఖ్యమంత్రి రోడ్‌షో నిర్వహించడంతో పాటు 'మేమంతా సిద్ధం' పేరిట ఏర్పాటుచేసిన సభల్లో పాల్గొన్నారు. ఆ జిల్లాలో పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి, గెలిపించాల్సిందిగా కోరారు. కానీ, నగరంలో అందుకు భిన్నంగా వ్యవహరించడం పార్టీ వర్గాలతోపాటు ప్రజల్లో చర్చనీయాంశమైంది.

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేమంతా సిద్ధం' పేరుతో సీఎం జగన్మోహన్‌రెడ్డి గత ఇరవై రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం జగన్ నగరంలో వేపగుంట జంక్షన్ నుంచి పీఎం పాలెం వరకూ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్కడా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించలేదు. రోడ్‌షో ఆసాంతం బస్సుపై నిలబడి, కొన్నిచోట్ల లోపల కూర్చొని ప్రజలకు నమస్కారం/అభివాదం చేయడంతోనే సరిపెట్టేశారు. ఆయా ... మిగతా 6వ పేజీలో

పద్మనాభంలో వడగళ్ల వర్షం

పద్మనాభం, ఏప్రిల్ 22 : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. గత కొన్ని రోజు లుగా భానుడి ప్రతాపానికి అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం పొందారు. పద్మనాభం, రెడ్డిపల్లి, మద్ది, కృష్ణాపురం తదితర గ్రామాల్లో ఈ వాన కురిసింది. వర్షం వల్ల వరి, మొక్కజొన్న, మామిడి రైతులు నష్టపోయారు.



పద్మనాభంలో కురిసిన వడగళ్లు

ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు



వివరాలు వెల్లడిస్తున్న విశాఖ డీఐజీ విశాల్ గున్నీ. పక్కన ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహీన్‌సిన్హా, చిత్రంలో లొంగిపోయిన మావోయిస్టులు

విశాఖపట్నం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): దక్షిణ బస్తర్ డివిజన్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రాంతంలో పనిచేస్తున్న ఆరుగురు మావోయిస్టులు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. చత్తీస్‌గఢ్‌కు చెందిన వీరందరిపైనా రివార్డులు ఉన్నాయి. విశాఖలోని పాత జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు, కిస్టారం ఏరియా కమిటీ సెక్రటరీ అయిన కుహరం మిథలేష్ అలియాస్ రాజు (37) పద్దెనిమిదేళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ నాలుగు ఎదురుకాల్పులు, పోలీసులపై దాడి, మూడు హత్యలతో కలిపి 30కి పైగా ఘటనల్లో పాల్గొన్నాడని డీఐజీ వివరించారు. మిథిలేష్‌పై రూ.ఐదు లక్షలు రివార్డు ఉందన్నారు. అలాగే కిస్టారం ఏరియా కమిటీ సభ్యుడు బరసె మాసా (30) దాదాపు 20 ఘటనల్లో పాల్గొన్నాడని ఇతనిపై రూ.నాలుగు లక్షలు రివార్డు ఉందన్నారు. కొంట ఏరియా కమిటీ సభ్యుడైన వెట్టి భీమా (32) దాదాపు 25 ఘటనల్లో పాల్గొన్నాడని అతనిపై కూడా రూ.నాలుగు లక్షల రివార్డు ఉందన్నారు. కిస్టారం ఏరియా కమిటీ సభ్యురాలైన వంజమ్ రామే అలియాస్ కమల (28)పై రూ.నాలుగు లక్షలు రివార్డు ఉందని, ఆమె జనతన్ సర్కార్ కమిటీలో పనిచేస్తూ యువతను మావోయిస్టు పార్టీలోకి నియమించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. కిస్టారం ఏరియా కమిటీ దళ సభ్యులైన మడకం సుక్కి (27), దూడి సోనీ (23)పై కూడా రూ. లక్ష చొప్పున రివార్డులు ఉన్నాయని డీఐజీ వివరించారు. వీరంతా మావోయిస్టు సిద్ధాంతాలపై విసుగు చెందడంతోపాటు, లొంగిపోయిన మావోయిస్టులకు ఏపీ ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహానికి ఆకర్షితులై జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే నిర్ణయానికి వచ్చి పోలీసుల ఎదుటకు వచ్చి స్వచ్ఛందంగా లొంగిపోయారన్నారు. వీరిపై ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న కేసులను తొలగించే విషయమై ఆరాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా పాల్గొన్నారు.

బొత్స ఆస్తులు 19.76 కోట్లు!

» అఫిడవిట్‌లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ వెల్లడి

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

విశాఖ లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తమ కుటుంబానికి రూ.19.76 కోట్ల ఆస్తులున్నట్టు తెలిపారు. బొత్స ఝాన్సీ వద్ద రూ.4.5 లక్షలు, బొత్స సత్యనారాయణ వద్ద రూ.4.75 లక్షల నగదు ఉందన్నారు. ఝాన్సీ వద్ద 325 తులాలు, సత్యనారాయణ వద్ద 31 తులాల బంగారం ఉంది. చరాస్తులు ఝాన్సీ వద్ద రూ.4.75 కోట్లు, ఆమె భర్త వద్ద రూ.3.78 కోట్లు ఉన్నాయి. స్థిరాస్తుల విలువ(భూమి, భవనాలు) ఝాన్సీ పేరిట రూ.4.46 కోట్లు, ఆమె భర్త పేరిట రూ.6.75 కోట్లు ఉన్నట్టు తెలిపారు. ఝాన్సీకి రూ.2.32 కోట్లు, సత్యనారాయణకు రూ.1.92 కోట్ల అప్పులు ఉన్నాయి. ఝాన్సీ, ఆమె భర్తకు చెరో వాహనం ఉంది. ఆమెపై కేసులు లేవు.

శ్రీభరత్ ఆస్తులు రూ.393.41 కోట్లు

విశాఖ లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న ఎం. శ్రీభరత్, ఆయన భార్య తేజస్విని పేరిట రూ.393.41 కోట్ల స్థిర, చర ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. శ్రీభరత్ వద్ద నగదు రూ.2,79,974, బంగారం 750 గ్రాములు, వెండి 51.8 కిలోలు ఉన్నాయి. చరాస్తుల విలువ రూ. రూ.16.89 కోట్లుగా పేర్కొన్నారు. తేజస్విని పేరిట రూ.22,356 నగదు, బంగారం 5.3 కిలోలు, వెండి 52.5 కిలోలు ఉన్నాయి. చరాస్తుల విలువ రూ.48.36 కోట్లుగా పేర్కొన్నారు. శ్రీభరత్ పేరిట కియా, ఆడిక్యూ 7 కార్లు ఉన్నాయి. స్థిరాస్తులకు సంబంధించి శ్రీభరత్‌కు రూ.183.95 కోట్లు, తేజస్వినికి రూ.44.20 కోట్ల విలువైన భూములు, స్థలాలు, భవనాలు ఉన్నాయి. శ్రీభరత్‌కు రూ.36.71 లక్షలు, తేజస్వినికి రూ.1.52 కోట్ల అప్పులు ఉన్నాయి.

నేడు సీతారామ కల్యాణం

సీతమ్మధార: సీతమ్మధార నార్త్ ఎక్స్ టెన్స్‌లోని శ్రీకృష్ణ మందిరం వద్దనున్న వేద సంరక్షణ సభ ప్రాంగణంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని మంగళవారం సాయంత్రంనిర్వహిస్తున్నట్లు వైదిక విజ్ఞాన విపంచి ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 24న శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం ఉంటుంది.



వంశీకృష్ణకు మద్దతు తెలుపుతున్న రజక సంఘాల ప్రతినిధులు



ఎస్‌వీపీ నగర్ ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ప్రారంభిస్తున్న దృశ్యం

పాలన సాగించడంలో వైసీపీ విఫలం

» దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ

జగదాంబ కూడలి, ఏప్రిల్ 22: జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని రజకసేవా సంఘం ప్రతినిధులు జనసేన వంశీ కృష్ణకు మద్దతు ప్రకటించారు. సోమవారం గ్రేటర్ 30, 36 వార్డుల పరిధిలోని రజక సేవా సంఘం పెద్దలు, బోడిబంగ్లా వద్ద రజక కుటుంబాల సభ్యులు ఆయను కలిశాయి. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు. గతంలో వైసీపీకి వీరంతా పనిచేశారు.

అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ కూటమి గెలుపునకు ప్రజలనుంచి అనుకూలత కనిపిస్తోందన్నారు. అధికార వైసీపీ పాలన సాగించడంలో విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో సమర్థమైన నాయకుడు చంద్రబాబు రాష్ట్రానికి అవసరం ఉందన్నారు.

జ్ఞానాపురం: గ్రేటర్ 34వ వార్డులోని కొబ్బరితోట ఎస్‌వీపీ నగర్‌లో ఉన్న శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారిని దక్షిణ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సందర్శించి పూజలు చేశారు.అనంతరం భారీ అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి విజయంతో రాష్ట్రానికి మంచిరోజులు

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

మాధవధార, ఏప్రిల్ 22 ; బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి విజయంతో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెన్మెత్సవిష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ బస్టాప్ నుంచి భారీ బైకు ర్యాలీతో ప్రచారం ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన అందించే లక్ష్యంగా కూటమి పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చినట్టు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. ఎన్‌జీజీ ఓస్ కాలనీ, మురళీ నగర్, మాధవధార ఉడాకాలనీ, ఆర్‌అండ్‌బీ జంక్షన్ దాటి మర్రిపాలెం, 104 ఏరియా, ఊర్వశి జంక్షన్ దాటి తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, శంకరమఠం, నార్త్ బీజేపీ పార్టీ ఆఫీసు, సీతమ్మధార, సత్యం జంక్షన్ మీదుగా ప్రచారం సాగించి తెలుగుతల్లి ఫ్లైఓవరు బ్రిడ్జి వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి సనపల.వరప్రసాద్, 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల.కీర్తి, జనసేన నాయకులు సంకు.వెంకటేశ్వరరావు, ఉషాకిరణ్, వార్డుల అధ్యక్షులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విష్ణుకుమార్‌రాజు నామినేషన్

విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకర్గం నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం నామినేషన్ వేయనున్నారు. సీతమ్మధారలో ఎన్ఆర్ఐ ఆస్పత్రి వెనుక నున్న ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర చేసుకుంటూ సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లనున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు ర్యాలీగా బయల్దేరి వెళతామన్నారు.



మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

'పది'లో జీవీఎంసీ పాఠశాలల విద్యార్థుల హవా

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 22 : పదో తరగతి ఫలితాల్లో గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలనుంచి 121 మంది పది పరీక్షలు రాయగా, వీరిలో 98 మంది (81 శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం బి.లక్ష్మీ నరస తెలిపారు. చింతపల్లి భరత్‌కు 586 మార్కులు వచ్చాయన్నారు. అలాగే గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీలోని జీవీ ఎంసీ ఉన్నత పాఠశాలనుంచి 68 మంది పరీక్షలకు హాజరుకాగా, 49మంది ఉత్తీర్ణులైనట్టు హెచ్‌ఎం సన్యాసిరావు తెలిపారు. విద్యార్థి ఇ.లోకేశ్ 575 మా ర్కులు సాధించారన్నారు.586 మార్కులు సాధించిన ఎన్‌జీజీ ఓస్‌కాలనీలోని పాఠశాల విద్యార్థి చింతపల్లి భరత్ హెచ్‌ఎం. లక్ష్మీనరస, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్పీపేట పాఠశాలలో 70శాతం ఉత్తీర్ణత

కంచరపాలెం: జీవీఎంసీ కప్పరాడ హైస్కూల్‌లోనక్కా యోగేశ్వరి 589 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాల నుంచి ఈఏడాది పదోతరగతి పరీక్షలకు 115మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 106 మంది ఉత్తీర్ణులై 92.17% ఫలితాలు సాధించినట్టు హెచ్‌ఎం విజయమాళిని తెలిపారు.

ప్రతిభ చాటిన విశ్వతేజ విద్యార్థులు

అక్కయ్యపాలెం: పదో తరగతి పరీక్షల్లో తాటిచెట్ల పాలెం లోని విశ్వతేజ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. పరీక్షకు 25 మంది విద్యార్థులు హాజరుకాగా, మొత్తం పాసై శాతం శాతం నమోదుచేసినట్టు ప్రిన్సిపాల్ ఐ.బాస్కరరావు తెలిపారు. జి.యశస్విని 579 మార్కులు సాధించినట్టు చెప్పారు. వీరిని అభినందించారు. గత 30 ఏళ్లలో తమ వద్ద చదివిన విద్యార్థులు పలు కేంద్ర, రాష్ట్ర పభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు.



యశస్విని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కరరావు

మురళీనగర్;మాధవధార జీవీఎంసీ హైస్కూలు స్టూడెంట్ జి.తేజేశ్ 600 గాను 584 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడు. తండ్రి నారాయణ జియో కంపెనీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. మాధవధార సాయిరాం నగర్ కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఐఐటీలో చేరి తన ఉన్నత విద్యాభ్యాసం లక్ష్యంగా చదువు సాగిస్తానని ఈసందర్భంగా తేజేశ్ తెలిపారు. మాధవధార స్కూల్‌లో మొత్తం 154 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరవ్వగా 134 మంది పాసయ్యారు. జి.లావణ్య 562 మార్కులతో స్కూల్ సెకండ్ ర్యాంక్‌లో నిలిచింది. 49వవార్డు బర్మాక్యాంప్‌లోని కె.కాలనీ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 117 మంది పదో తరగతి పరీక్షలు రా యగా, 101 పాసయ్యారు. ఈ స్కూల్లో బి.నవ్యశ్రీ 573 మార్కులు సాధించారు.



నక్కా యోగేశ్వరి 589, కప్పరాడ జీవీఎంసీ పాఠశాల



చింతపల్లి భరత్ (600/586) ఎన్‌జీజీవోఎస్ పాఠశాల



తేజేశ్ 584, మాధవధార స్కూల్



ప్రతీక్ 580, ఎన్‌ఎంసీహెచ్‌ఎస్ పాఠశాల

సీతమ్మధార: సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని జీవీఎంసీ ఎన్‌ఎంసీహెచ్ స్కూల్‌లో పదోతరగతి చదువుతున్న ఉప్పాల ప్రతీక్ 580 మార్కులు సాధించాడు. పాఠశాలనుంచి 225 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 169 మంది ఉతీ ర్ణత సాధించారు. 500 పైగా మార్కులను 13 మం ది విద్యార్థులు, 450పైగా 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారని హెచ్‌ఎం రాంప్రసాద్ తెలిపారు. మధురానగర్‌లోని జీవీఎంసీ పాఠశాలలో 90 శాతం ఉతీర్ణత సాధించినట్టు హెచ్ ఎం శాంతికుమారి తెలిపారు. బి.భార్గవికి 579 మార్కులు సాధించినట్టు చెప్పారు.

హరగోపాల్ స్కూల్ విద్యార్థుల సత్తా

అక్కయ్యపాలెం: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీలోని హరగోపాల్ స్కూల్ విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో అ ధికమార్కులు సాధిం చారు. ఇ. ప్రవల్లిక (592), జి.నిఖిత (588) మార్కులు సాధించినట్టు పాఠశాల యాజమాన్యం తెలిపింది.



నిఖిత 588

'బాలభాను' విద్యార్థి ప్రతిభ

మురళీనగర్; 50వవార్డులోని బాలభాను స్కూలు విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు దక్కింది. రెడ్డి హేమంత్ కుమార్ 600 మార్కులకు గాను 596 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు. తండ్రి రెడ్డినాగభూషణ్ డాక్‌యార్డ్ సమీపాన ఈడీఆర్ గోడౌన్‌లో రోజు కూలీగా పనిచేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరు మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ దరి సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు ఎదుట కాలనీలో నివాసం ఉంటున్నారు. తల్లి సత్యవతి సాధారణ గృహిణి. ఈ ఫలితం సాధించిన విద్యార్థి హేమంత్ మాట్లాడుతూ, తాను ఎంపీసీ గ్రూప్‌లో ఇంటర్ పూర్తి చేసిన తర్వాత లక్ష్యం నిర్దేశించుకుంటానని తెలిపారు. ఈసందర్భంగా స్కూల్ చైర్మన్ ఎస్.ఎన్.రాజు, కరస్పాండెంట్ బి.ఆర్.కె. రాజు,ప్రిన్సిపాల్ శుభశ్రీ అభినందించారు.



596 మార్కులు సాధించిన హేమంత్‌కుమార్‌ను అభినందిస్తున్న బాలభాను స్కూలు యాజమాన్యం

ఘనంగా పోలమాంబ తొలేళ్లు ఉత్సవం

పెదవాల్తేరు, ఏప్రిల్ 22 : కరకచెట్టు పోలమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనం తరం భక్తులను దర్శనాలకు అనుమ తించారు. రాత్రి పెదవాల్తేరులో మద్దివారి పెద్దింట వద్ద, అమ్మవారి సదునుపట్టు వద్ద తెల్లవారుజాము వరకు తొలేళ్ల ఉత్సవం జరిగింది. అర్ధరాత్రి తరువాత రూ. 1,516 చెల్లించిన భక్తులకు తెల్లవారుజామున 2.30 వరకు అమ్మవారికి వారి స్వాహస్తాలతో పంచామృతాభిషేకం చేసుకునే అవకాశం కల్పించారు. అలాగే మంగళవారం ప్రధాన పండుగ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్టు ఈఓ శిరీష తెలిపారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

సీతంపేట, ఏప్రిల్ 22: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలి.. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయసు గల యువకుడు మృతిచెందినట్టు సమాచారం రావడంతో సీఐ ఎస్.రమేష్, ఎస్ఐ ధర్మేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు రోజులుగా ఇతడు మద్యం తాగి వాంతులు చేసుకుంటూ తిరుగుతున్నాడని స్థానికులు తెలిపారు. సోమవారం పడిపోయి తిరిగి లేవకపోవడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడు ధరించిన నీలం రంగు టీ షర్ట్‌పై లక్ష్మీ గణపతి యూత్ అని, ఎడమ చేతి దండపై అమ్మ అని రాసి ఉంది. మృతదేహాన్ని కేజీహెచ్‌కి మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8331041588కి సమాచారమందించాలని సీఐ కోరారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ఆధునిక సాగుతో అధిక దిగుబడులు

మహారాణిపేట, ఏప్రిల్ 22: రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ విధానాలను లాభసాటిగా వ్యవసాయం తీర్చిదిద్దుకోవాలని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వ విద్యాలయం పరిశోధనా సంచాలకులు ఎల్. ప్రశాంతి అన్నారు. నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో ఉత్తర కోస్తా మండల పరిశోధనా విస్తరణ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో మత్స్యశాఖ కూడా తగు పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కన్వీనర్ బాలు నాయక్, డాక్టర్ పీవీకే జగన్నాధరావు, కేఎస్ఎస్ నాయక్ , డాక్టర్ జో కిజుకుడెన్ తదితరులతో పాటు ఉత్తర కోస్తా వ్యవసాయ శాఖ డీఏవోలు ఉద్యావన శాఖ అధికారులు, నాబార్డు అధికారులు, పశు సంవర్థక శాఖ, ఆత్మ అధికారులు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ- బెంగళూరు ప్రత్యేక రైళ్ల సమయాల్లో మార్పు

విశాఖపట్నం, ఏప్రిల్ 22: వేసవి ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ, ఎస్ఎంవీ బెంగళూరు మధ్య ప్రవేశపెట్టిన ప్రత్యేక రైళ్ల రాకపోకల సమయాలను సాంకేతిక కారణాలతో సవరించినట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. అయితే, కేవలం ఎస్ఎంవీ బెంగళూరు నుంచి విశాఖ వచ్చే 08550 నంబరు గల ప్రత్యేక రైలు వేళల్లో మాత్రమే మార్పు చేసినట్టు పేర్కొన్నారు

టెన్త్‌లో 91.15% పాస్

... 5వ పేజీ తరువాయి

సంవత్సరంలో 82.68 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 91.15 శాతం నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే 8.47 శాతం పెరిగింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఉత్తీర్ణతా శాతం పెరుగు దల గణనీయంగా ఉండడంతో జిల్లా ర్యాంకు పడిపోయింది.

ఎయిడెడ్ పాఠశాలల్లో 86.86 శాతం ఉత్తీర్ణత

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. గత ఏడాది 71.19 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 86.86 శాతం (15.67 శాతం పెరుగుదల) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎయిడెడ్ పాఠశాలల నుంచి 548 మంది పరీక్షలకు హాజరు కాగా, 476 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ఏపీ రెసిడెన్సియల్ స్కూళ్ల నుంచి 78 మంది పరీక్షకు హాజరు కాగా 77 మంది ఉత్తీర్ణత (98.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యాడు. గత ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో ఉంటూ పదో తరగతి పరీక్షకు హాజరైన 278 మంది విద్యార్థుల్లో 273 మంది (98.2 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 93.27 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 98.2 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇక ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది 710 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 497 మంది (70 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 213 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. గత ఏడాది 62.75 శాతం ఉత్తీర్ణత కాగా, ఈ ఏడాది 70 శాతంగా నమోదైంది.

కేజీబీవీల్లో 99.12 శాతం ఉత్తీర్ణత

కేజీబీవీల్లో ఉత్తీర్ణతా శాతం ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. గత ఏడాది 93.58 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 99.12 శాతం నమోదైంది. మొత్తంగా కేజీబీవీలు నుంచి 114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, ఒకే ఒక్క విద్యార్థి ఫెయిల్ అయ్యాడు.

మునిసిపల్ స్కూళ్ల నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 2,243 మంది విద్యార్థులు హాజరు కాగా, 1813 మంది (80.83 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 429 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. గత ఏడాది మునిసిపల్ స్కూల్స్ ఉత్తీర్ణత శాతం 64.49 కాగా, ఈ ఏడాది 80.83 శాతానికి పెరిగింది. ప్రైవేటు స్కూళ్ల నుంచి ఈ ఏడాది 17,654 మంది పరీక్షలకు హాజరు కాగా, 17,076 మంది (96.73 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 92.3 శాతం కాగా, ఈ ఏడాది మరింత పెరిగింది. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులు 207 మంది పరీక్షలకు హాజరు కాగా 201 మంది (97.1 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది 76.92 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది అది మరింత పెరిగింది. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులు 121 మంది పరీక్షలకు హాజరు కాగా, 115 మంది (95.04 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది సాధించిన 83.62 శాతం కంటే ఇది ఎక్కువ. జిల్లా పరిషత్ హైస్కూళ్ల నుంచి 6,346 మంది పరీక్షలకు హాజరుకాగా 5,153 మంది (81.2 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది సాధించిన ఉత్తీర్ణత శాతం 65.06 కంటే ఇది ఎక్కువ.

కోల్ యార్డులన్నీ ఖాళీ..!

... 5వ పేజీ తరువాయి

రాష్ట్రానికి 9 శాతం చొప్పున రూ.180కోట్లు జీఎస్‌టీగా చెల్లిస్తుంది. నెలకు రూ.2 వేల కోట్ల అమ్మకాలపై 18 శాతం చొప్పున రూ.360 కోట్లు పన్ను చెల్లిస్తోంది. ఇంత ఆదాయం సమకూర్చే సంస్థ రెండు వారాలుగా ముడి సరుకు లేక ఇబ్బంది పడుతుంటే అటు కేంద్రం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించడం లేదు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోకుండా చోద్యం చేస్తున్నాయి.

తక్షణమే ముందుకు రావాలి: అయోధ్యరామ్

ఇది అదానీ గంగవరం పోర్టు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంటులకు సంబంధించిన సమస్య కాదని, ఈ పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది సమస్య అని ఉక్కు పోరాట కమిటీ కన్వీనర్ అయోధ్యరామ్ అన్నారు. ఇది ఆర్థిక సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉందని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ముందుకొచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వైసీపీలో కలవరం

... 5వ పేజీ తరువాయి

నియోజకవర్గాల్లో రోడ్‌షో చేస్తున్నప్పుడు కనీసం అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థిని పరిచయం చేసే ప్రయత్నం చేయకపోవడంపై పార్టీ నేతల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. బస్సు యాత్రలో భాగంగా జగన్ ప్రతి జిల్లాలో ఏదో ఒకచోట సభలో పాల్గొన్నారు. అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి, వారిని పొగుడుతూ ఓట్లేయాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లాలో కూడా సభ నిర్వహించడంతోపాటు పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. అలాంటిది రాష్ట్ర పరిపాలనా రాజధానిగా తాను స్వయంగా ప్రకటించిన విశాఖ నగరంలో మాత్రం ఎక్కడా ఒక సభ కూడా ఏర్పాటుచేయకపోవడం, నగర పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థులను కనీసం పరిచయం చేయకుండానే బస్సు యాత్రను ముగించడం పార్టీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. జనాల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో సీఎం నిరుత్సాహానికి గురై ఉంటారని, అందుకే మొక్కుబడిగా రోడ్‌షో ముగించేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పరిణామం తమ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను కలవరపాటుకు గురిచేస్తోందని వైసీపీ నేతలే పేర్కొంటున్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారం నిమిత్తం వస్తున్నారని తెలిసి నగర పరిధిలో ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులంతా చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రజల నుంచి సీఎం జగన్‌కు ఆశించిన స్థాయిలో ఆదరణ కానరాకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

సీతంపేట, ఏప్రిల్ 22: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని ఉపాధి అవకాశాలు పొందేలా తమ కళాశాల ఎల్‌అండ్‌టీ ఎడ్యుటెక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు బుల్లయ్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు ఇరువర్గాలుఒప్పందాల సంతకాలు చేశాయి. ఎల్‌అండ్‌టీ ఎడ్యుటెక్ కాలేజ్ కనెక్ట్ బిజినెస్ హెచ్ ఎంఎఫ్ ఫెబిన్, రీజనల్ మేనేజర్ మయాంక్ రంజన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దీపక్ చౌదరి ఉన్నారు.

'పది' ఫలితాల్లో 'నారాయణ' ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విశాఖ ఏజీఎం రాజ్‌కుమార్

సిరిపురం, ఏప్రిల్ 22 : విశాఖపట్నం నారాయణ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విశాఖ ఏజీఎం జి. రాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఏజీఎం కార్యా లయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు షేక్ ఫరీదా 596, ఎస్. తనుశ్రీ 592, కె. చందన 590 మార్కులు సాధించగా 28 మంది విద్యార్థులకు 580కి పైగా మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థులు ఇంటర్, మెయిన్స్, అడ్వాన్స్, నీట్‌లో కూడా మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు పేరు తీసుకురావాలని సూచించారు. తమ పాఠశాలల నుంచి 372 మంది పరీక్షలు రాయగా ప్రతి విద్యార్థి సగటున 511 మార్కులు సాధించి, శతశాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాలల రాష్ట్ర సమన్వయకర్తలు కె. శివప్రతాప్, ఎన్. రాంనరేష్, ఆర్ఈలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థుల విజయభేరి



596 మార్కులు సాధించిన అశ్రిత్, యుదిష్టర్‌లను అభినందిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

మహారాణిపేట, ఏప్రిల్ 22: పదో తరగతి పలితాల్లో శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరీ మోగించారు. స్టేట్ టాప్ మార్కులు 600కుగాను 598 మార్కులు ముగ్గురు, 597 మార్కులు తొమ్మిదిమంది తమ విద్యార్థులు సాధించినట్టు శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం ఎం.వి. సురేశ్ తెలిపారు. 596 మార్కులు 24 మందికి , 595 మార్కులు 55 మందికి, 594 మార్కులు 123 మందికి పైగా వచ్చినట్టు ఆయన వివరించారు. సుమారు 132 బ్రాంచీల్లో 100కి 100శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి ఎస్. శ్రీకర్ 597 మార్కులు , 596 మా ర్కులతో ఎస్. అశ్రిత్ , పల్లి యుదిస్టర్ అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖ జిల్లానుంచి 61 మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించినట్టు చెప్పారు. రీజనల్ ఇన్‌చార్జీలు ఆలీ, రమణ, ప్రిన్సిపాల్ సూర్యనారాయణ మూర్తి, అకాడమిక్ డీన్‌లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

సత్తా చూపిన సర్కారు స్కూళ్ల విద్యార్థులు

పదో తరగతిలో 580కు పైగా మార్కులు సాధించిన పలువురు విద్యార్థులు


పి.కీర్తి మేఘన (589/600)


ఆర్.గీత (589/600)


జశ్వంత్ (588/600)


పక్కి వినోద్ (586/600)

గోపాలపట్నం, ఏప్రిల్ 22: గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 20 నుంచి శాతం నుంచి 30 వరకు పెరిగింది. స్థానిక జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల నుంచి 249 మంది టెన్త్ పరీక్షలకు హాజరవ్వగా 205 విద్యార్థులు ఉత్తీర్ణులవ్వడంతో 82 శాతం నమోదైంది. ఈ పాఠశాలకు చెందిన పి.కీర్తి మేఘన, ఆర్.గీత 589 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ఇక్కడి జిల్లా పరిషత్తు బాలుర పాఠశాల నుంచి 222 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 167 మంది పాసవ్వడంతో 75 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బి.సత్య ప్రహర్ష అనే విద్యార్థి 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎల్లపువానిపాలెం జెడ్పీ హై స్కూల్ నుంచి 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 94 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. హెచ్‌సీ వెంకటాపురం (పద్మనాభగర్) పాఠశాల 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది ఉత్తీర్ణులై 86 శాతం, కొత్తపాలెం జెడ్పీ హైస్కూల్ నుంచి 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు 52 మంది ఉత్తీర్ణులై 92 శాతం నమోదైంది. అదేవిధంగా మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ గురుకుల పాఠశాల నుంచి 70 మంది హాజరవ్వగా 69 మంది పాసవ్వడంతో 98 శాతం, నరవ జెడ్పీ హైస్కూల్ నుంచి 163 మంది హాజరవ్వగా 149 మంది ఉత్తీర్ణులవ్వడంతో 91 శాతం నమోదైంది. నరవలోని సాంఘిక సంక్షేమశాఖ బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నుంచి 54 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 53 మంది ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణతను సాధించింది. పక్కి వినోద్ అనే విద్యార్థి 586 మార్కులు సాధించాడు.

ప్రతిభ చూపి జీవీఎంసీ విద్యార్థులు

మల్కాపురం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మల్కాపురం, శ్రీహరిపురం, సింధియా ప్రాంతాల్లోని జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులు సత్తా చూపారు. మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు చెందిన 241 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 219 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ప్రథమ శ్రేణిలో 168 మంది, ద్వితీయ శ్రేణిలో 34, తృతీయ శ్రేణిలో 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జశ్వంత్ అనే విద్యార్థి 588 మార్కులు సాధించాడు. అలాగే శ్రీహరిపురం గ్రేటర్ పాఠశాలలో 118 మంది పరీక్షలు రాయగా 101 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో రామ్‌సింగ్ లోకేశ్ అనే విద్యార్థికి 582 మార్కులు, టి.జగదేశ్వరికి 580 మార్కులు వచ్చాయి. షిప్‌యార్డు గాంధీగ్రామ్ జీవీఎంసీ పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు.

'పెందుర్తి'లో 83 శాతం ఉత్తీర్ణత

పెందుర్తి: మండలంలోని పన్నెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం 1,127 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 940 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 144 మంది 500కు పైగా మార్కులు సాధించారు. కాగా నరవలోని గురుకుల పాఠశాల విద్యార్థి వినోద్ 586 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

'గాజువాక'లో 76 శాతం..

గాజువాక: టెన్త్ పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 76.03 శాతం ఉత్తీర్ణత సాధించాయి. అగనంపూడి హైస్కూల్‌లో 166 మంది విద్యార్థులకుగాను 121 మంది ఉత్తీర్ణులవ్వగా, వాన సాహితి 584 మార్కులను సొంతం చేసుకుంది. యారాడ స్కూల్‌లో 35 మందికి 31 మంది, గాజువాక స్కూల్‌లో 412 మందికి 292 మంది, కణితి హైస్కూల్‌లో 228 మందికి 169 మంది పాసయ్యారు. అలాగే మింది స్కూల్‌లో 131 మందికి 122 మంది, అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో 117 మందికి 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

నడుపూరు హైస్కూల్‌లో 78 శాతం..

పెదగంట్యాడ: పదో తరగతి పరీక్షల్లో నడుపూరు జెడ్పీ ఉన్నత పాఠశాల 78 శాతం ఉత్తీర్ణత సాధించింది. 324 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 254 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించింది.


బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

శ్రీభరత్, గణబాబులను గెలిపించాలని బైక్ ర్యాలీ

మల్కాపురం, ఏప్రిల్ 22: తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పీజీవీఆర్ నాయుడు (గణబాబు)లను గెలిపించాలని కోరుతూ టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పారిశ్రామిక ప్రాంతంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడి పోయిందని, అన్ని వర్గాల కార్మికులకు చాలా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వంశీకిశోర్, మిత్రరెడ్డి శంకర్, డి.రాంబాబు, బి.వెంకటరావు, మారుతి, లక్ష్మణరావు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి'

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 22: స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డీవీఆర్‌ఈఎస్‌యూ అధ్యక్షుడు గల్లా శంకర్‌సాయిరాం కోరారు. ప్లాంట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందలాది రోజులుగా కార్మికులు ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు డీవీ రమణారెడ్డి, నూకరాజు, రెడ్డి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


61వ వార్డు పరిధి బాపూజీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న పిల్లా రమాకుమారి


గోపాలపట్నంలో ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

వైసీపీ పాలనతోనే రాష్ట్రానికి మేలు

వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పిల్లా రమాకుమారి

మల్కాపురం, ఏప్రిల్ 22: వైసీపీ ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. 61వ వార్డు పరిధి బాపూజీ కాలనీలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమాకుమారి టీడీపీ హయాంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురయ్యారో అందరికీ తెలిసిందేనన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ముంగిట్లోకి పాలన వచ్చిందని పేర్కొన్నారు. దీంతో అందరూ వైసీపీ పాలననే కోరుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపిస్తే విశాఖతో పాట పశ్చిమ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. వీరిద్దరి గెలుపు కోసం వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, వైసీపీ వార్డు అధ్యక్షుడు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు (వాసు), తదితరులు పాల్గొన్నారు.

'ఆడారి'ని గెలిపించాలంటూ 'బెహరా' ప్రచారం

గోపాలపట్నం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఆనంద్‌కుమార్‌గా మద్దతుగా 91వ వార్డు పరిధి గోపాలపట్నంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నప్పుడు ఆనంద్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల రానున్న ఎన్నికల్లో పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణకు సహకరించిన వైసీపీ

తెలుగుదేశం పార్టీ 'గాజువాక' అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు


పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 22: ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వైసీపీ ప్రభుత్వం సహకరించిందని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా సీఎం జగన్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏమీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడకు తాను వెళ్లినా విశేష స్పందన వస్తుందని, దీనికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల కృషే కారణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్టీల్‌ప్లాంట్, గంగవరం పోర్టు, ఏపీఐఐసీ నిర్వాసితుల సమస్యలతో పాటు గాజువాకలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కోడిగుడ్డు మంత్రి రాజకీయాలు గాజువాకలో చెల్లవని, వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ 'గాజువాక' కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ కూటమి విజయం చారిత్రాక అవసరమన్నారు. జనసేన ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, బొండా జగన్, దల్లి గోవింద్, మొల్లి ముత్యాల నాయుడు, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, ఎండీ రఫీ, తిప్పల రమణారెడ్డి, గడసాల అప్పారావు, గంధం వెంకటరావు, గూటూరు శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వీఎస్ఈజెడ్‌లో అంచనాలకు మించి ఎగుమతులు

సేవా విభాగంలోనే రూ.1,54,606 కోట్ల ఎగుమతులు చేశాం

మిగిలిన విభాగాల ద్వారా రూ.69,924 కోట్ల విదేశీ మారకద్రవ్యం లభ్యం

డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాసరావు


ముప్పాల శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 22: దువ్వాడ వీఎస్ఈజెడ్ అంచనాలకు మించి ఎగుమతులు సాధించిందని దువ్వాడలోని వీఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. దువ్వాడలోని వీఎస్ఈజెడ్ పరిపాలనా భవనంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చితే 24 శాతం వృద్ధి రేటుతో అంచనాలకు మించి ఎగుమతులు జరిగాయన్నారు. ఈ ఏడాది రూ.2,24,631 కోట్ల విలువైన వస్తువుల ఎగుమతులు, సేవలతో వృద్ధి సాధించామన్నారు. సేవా విభాగంలో రూ.1,54,606 కోట్ల ఎగుమతులు, మిగిలిన విభాగాల్లో రూ.69,924 కోట్ల విలువ చేసే విదేశీ మారకద్రవ్యాన్ని రాబట్టామన్నారు. అలాగే ఏపీలో తొమ్మిది యూనిట్లు, తెలంగాణలో 22 యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని పేర్కొన్నారు. 2023 ఏడాది ముగిసే నాటికి వివిధ యూనిట్ల ద్వారా రూ.లక్షా పది కోట్లు విలువైన పెట్టుబడుల ద్వారా సుమారు ఆరు లక్షల మందికి ఉపాధి లభించిందన్నారు. వివిధ యూనిట్ల యాజమాన్యాలు, అధికారుల కృషి వల్లే ఈ ఘనత సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బొర్రమాంబ అనుపోత్సవం

అగనంపూడి, ఏప్రిల్ 22: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం బొర్రమాంబ అమ్మవారి అనుపోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ప్రతినిదులు భారీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనాలను వేకువజాము మూడు గంటల నుంచే ప్రారంభిస్తామని ఉత్సవ కమిటీ చైర్మన్ చిత్తా గణేశ్ తెలిపారు. సాయంత్రం బండ్ల వేషాలు, సంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారి అనుపోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. కాగా సోమవారం అమ్మవారి తొలేళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు కోటి దీపాల జాతను జరిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గల్లా రాజు, చిత్తా కనకరాజు, కె.పైడిరాజు, ఎం.నరసింగరావు, శ్రీను, సత్యారావు, సమర, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు

తెలుగుదేశం పార్టీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు


56వ వార్డులో చేపట్టిన ప్రచారంలో మాట్లాడుతున్న పి.గణబాబు

ఆర్పీ పేట, (కంచరపాలెం), ఏప్రిల్ 22: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చక అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 56వ వార్డు పరిధి చాకలిగెడ్డ, దయానందనగర్, ముత్యమాంబ కాలనీ ప్రాంతాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింత ఉన్నతంగా అభివృద్ధి చేసేందుకు గాను మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక అభ్యర్థులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, స్థానికేతరులను ఎవరూ నమ్మవద్దన్నారు. రాష్ట్రానికి రాజధాని నిర్మాణం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలన్నా, ప్రశాంత వాతావరణం నెలకొనాలన్నా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి ప్రజలందరూ చరమగీతం పాడాలని గణబాబు పిలుపునిచ్చారు. నగరంలో పేదలు నివాసముండే ప్రాంతాల్లోని వారికి ఇళ్లను నిర్మించి అందించిన ఘనత తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చాకలిగెడ్డ, దయానందనగర్, రాజీవ్‌కాలనీ పేదలకు టిడ్కో ఇళ్లను నిర్మించి అందించడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిమూర్తుల ద్వయంతో ఏపీ హ్యాపీ

జనసేన పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, ఏప్రిల్ 22: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సుస్థిరత ఏర్పడుతుందని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఇక్కడి కోటనరవలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిమూర్తుల్లాంటి మోదీ, చంద్రబాబు, పవన్ ద్వయానికి పట్టం కడితే ఏపీ హ్యాపీగా ఉంటుందన్నారు. ప్యాలెస్‌లో కూర్చుని బటన్ నొక్కి తాయిలాలు ఇచ్చేస్తే ఓట్లు పడతాయనుకోవడం అవివేకమన్నారు. అనకాపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న సీఎం రమేశ్‌కు కమలం గుర్తుపై, తనకు గాజు గ్లాసుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సీఎం రమేశ్ సోదరుడు శ్రీనివాసులనాయుడు, కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, బీజేపీ నాయకుడు గొర్లె రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిరక్షణమే మా ధ్యేయం: 'పంచకర్ల'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని జనసేన 'పెందుర్తి' అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ప్లాంట్ టౌన్‌షిప్‌లో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ ఉక్కు అంశంపై వైసీపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని, కూటమి విజయంతోనే ప్లాంట్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు. నాయకులు గోలకోటి సోమన్న, కె.త్రినాధరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, శివనాగేశ్వరరావు, చిట్టి నాయుడు, దీప్తి, బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీభరత్ నామినేషన్‌కు తరలి వెళ్లిన కూటమి శ్రేణులు

అగనంపూడి, ఏప్రిల్ 22: తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్ సోమవారం చేపట్టిన నామినేషన్ కార్యక్రమానికి 79, 85 వార్డుల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, టీడీపీ 85వ వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర జెండాలు ర్యాలీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కరణం సత్యారావు, గంతకోరు అప్పారావు, కె.జగదీశ్, బి.సత్యనారాయణ, ఎస్.సింహాచలం, కె.తిలక్, డి.రమేశ్, బుల్లేట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుటౌన్‌షిప్: కూటమి ఎంపీ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రజలు భారీగా తరలివెళ్లారు. 78వ వార్డు ఇన్‌ఛార్జి అడుసుమల్లి దీప్తి నేతృత్వంలో నాయకులు కోగంటి లెనిన్‌బాబు, విళ్లా రామ్మోహన్‌కుమార్, శివనాగేశ్వరరావు, భారీ సంఖ్యలో మహిళలు తరలివెళ్లారు.

సినిమా గైడ్

- **పారిజాత పర్వం :** సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), మోహిని(గాజువాక), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **టెనెంట్ :** శారద, విశేష్ (గోపాలపట్నం), తాతా (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** మెలోడి, గోకుల్, శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి),
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కిన్నెర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **మార్కెట్ మహాలక్ష్మి :** శ్రీలీలామహల్, సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 24, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 28, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 28, బీరకాయలు 40, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 24, క్యారెట్ 38, దొండకాయలు 30, బంగాళదుంపలు 30, అరటికాయ (పెద్దది)6, అల్లం (పాతది) 148, మునక్కాడలు (కిలో) 36, బరబాటి 34, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 110, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 70, ఆగాకర 72, పొటల్స్ 64, కీరదోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	411
విజయనగరం	415
శ్రీకాకుళం	415

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	110
ఫారం ధర	--	130
విత్ స్కిన్	--	230
స్కిన్‌లెస్	--	240

మరికొన్ని సిటీ వార్తలు పేజ్ 11లో


హనుమాన్ వాహనంపై వేంకటేశ్వరస్వామి

వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 22: జీవీఎంసీ 87వ వార్డు పరిధి రాజులపాలెంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు చేశాక స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మహా సుదర్శన ఇష్టి హోమాలు, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాలను పఠించారు. అనంతరం హనుమాన్ వాహనంపై శ్రీవారిని ఉంచి ఊరేగించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. అలాగే సాయంత్రం కల్పవృక్షం వాహనంపై శ్రీవారిని ఆశీనులను చేసి పురవీధుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల అన్నమాచార్యుల గీతాల నడుమ ఊరేగించారు.

అప్పన్న కల్యాణోత్సవాల్లో నేడు

సింహాచలం, ఏప్రిల్ 22: సింహాద్రి అప్పన్న వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేకువజాము 3 గంటలకు సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, ఉదయం 6.30 నుంచి 8 వరకు పూర్ణాహుతి, మంగళాశాసనం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, తిరువీధి సేవ, చక్ర స్నానం చేయనున్నారు. 8 నుంచి భక్తులకు దర్శనాలు, 11.30 నుంచి 12.30 వరకు మహా నివేదన చేస్తారు కాబట్టి భక్తులకు దర్శనాలు నిలిపివేస్తారు. రాత్రి 7 నుంచి ఆరాధనలు, హోమాలు, నివేదన, మృగయోత్సవం, అశ్వ వాహనంపై తిరువీధి, ధ్వజావరోహణం జరిపి రాత్రి 11 గంటలకు కవాట బంధనం చేస్తారు.

'పెందుర్తి'లో రెండు నామినేషన్లు స్వీకరణ

పెందుర్తి, ఏప్రిల్ 22: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి ఇక్కడి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో సోమవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. నేషనల్ జనశక్తి పార్టీ తరఫున ఈ.వెంకటరమణ, పిరమిడ్ పార్టీ నుంచి ఈత రోజ నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు 13 నామినేషన్లను స్వీకరించినట్టు ఈఆర్వో శేషశైలజ తెలిపారు.

గాజువాకలో ఈఆర్వో కార్యాలయంలో..

గాజువాక: ఇక్కడి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఈఆర్వో డి.లక్ష్మారెడ్డి రెండు నామినేషన్లను స్వీకరించారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి ఎన్.అప్పారావు, స్వతంత్ర్య అభ్యర్థి కాండ్రేగుల ఆదినారాయణ నామినేషన్లు దాఖలు చేశారు. కాగా సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు మరో సెట్ నామినేషన్ పత్రాలను అందించారు. దీంతో ఇప్పటివరకు తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి.

26లోగా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోండి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 22: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ విధులు నిర్వహించనున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు గాను ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గాజువాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ డ్యూటీ ఉత్తర్వులతో పాటు ఫారం-12 దరఖాస్తును ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ సమయంలో కానీ కలెక్టర్ కార్యాలయంలో గానీ దరఖాస్తులు ఇచ్చినవారు మళ్లీ ఇప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

స్టీల్‌ప్లాంట్ గురించి జగన్ మాట్లాడకపోవడం సిగ్గుచేటు

టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 22: నగరంలో బస్సు యాత్ర చేపట్టిన సీఎం జగన్ కనీసం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మాట్లాడకపోవడం సిగ్గుచేటని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి విమర్శించారు. ప్లాంట్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై ఏనాడు సీఎం స్పందించకుండా కార్మిక వర్గాన్ని, నిర్వాసితులను మోసం చేస్తున్నారన్నారు. లక్షలాది కుటుంబాలు స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నందున కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. నాయకులు కోగంటి లెనిన్‌బాబు, శివనాగ్సేరరావు, రఘుప్రసాద్, చిన్నారావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు



వివరాలు వెల్లడిస్తున్న విశాఖ డీఐజీ విశాల్ గున్నీ. పక్కన ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, చిత్రంలో లొంగిపోయిన మావోయిస్టులు

విశాఖపట్నం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): దక్షిణ బస్తర్ డివిజన్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రాంతంలో పనిచేస్తున్న ఆరుగురు మావోయిస్టులు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వీరందరిపైనా రివార్డులు ఉన్నాయి. విశాఖలోని పాత జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు, కిస్టారం ఏరియా కమిటీ సెక్రటరీ అయిన కుహరం మిథలేష్ అలియాస్ రాజు (37) పద్దెనిమిదేళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ నాలుగు ఎదురుకాల్పులు, పోలీసులపై దాడి, మూడు హత్యలతో కలిపి 30కి పైగా ఘటనల్లో పాల్గొన్నాడని డీఐజీ వివరించారు. మిథిలేష్‌పై రూ.ఐదు లక్షలు రివార్డు ఉందన్నారు. అలాగే కిస్టారం ఏరియా కమిటీ సభ్యుడు బరసె మాసా (30) దాదాపు 20 ఘటనల్లో పాల్గొన్నాడని ఇతనిపై రూ.నాలుగు లక్షలు రివార్డు ఉందన్నారు. కొంట ఏరియా కమిటీ సభ్యుడైన వెట్టి భీమా (32) దాదాపు 25 ఘటనల్లో పాల్గొన్నాడని అతనిపై కూడా రూ.నాలుగు లక్షల రివార్డు ఉందన్నారు. కిస్టారం ఏరియా కమిటీ సభ్యురాలైన వంజమ్ రామే అలియాస్ కమల (28)పై రూ.నాలుగు లక్షలు రివార్డు ఉందని, ఆమె జనతన్ సర్కార్ కమిటీలో పనిచేస్తూ యువతను మావోయిస్టు పార్టీలోకి నియమించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. కిస్టారం ఏరియా కమిటీ దళ సభ్యులైన మడకం సుక్కి (27), దూడి సోనీ (23)పై కూడా రూ. లక్ష చొప్పున రివార్డులు ఉన్నాయని డీఐజీ వివరించారు. వీరంతా మావోయిస్టు సిద్ధాంతాలపై విసుగు చెందడంతోపాటు, లొంగిపోయిన మావోయిస్టులకు ఏపీ ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహానికి ఆకర్షితులై జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే నిర్ణయానికి వచ్చి పోలీసుల ఎదుటకు వచ్చి స్వచ్ఛందంగా లొంగిపోయారన్నారు. వీరిపై ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న కేసులను తొలగించే విషయమై ఆరాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు.

బొత్స ఆస్తులు 19.76 కోట్లు!

» అఫిడవిట్‌లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ వెల్లడి

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

విశాఖ లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తమ కుటుంబానికి రూ.19.76 కోట్ల ఆస్తులున్నట్టు తెలిపారు. బొత్స ఝాన్సీ వద్ద రూ.4.5 లక్షలు, బొత్స సత్యనారాయణ వద్ద రూ.4.75 లక్షల నగదు ఉందన్నారు. ఝాన్సీ వద్ద 325 తులాలు, సత్యనారాయణ వద్ద 31 తులాల బంగారం ఉంది. చరాస్తులు ఝాన్సీ వద్ద రూ.4.75 కోట్లు, ఆమె భర్త వద్ద రూ.3.78 కోట్లు ఉన్నాయి. స్థిరాస్తుల విలువ(భూమి, భవనాలు) ఝాన్సీ పేరిట రూ.4.46 కోట్లు, ఆమె భర్త పేరిట రూ.6.75 కోట్లు ఉన్నట్టు తెలిపారు. ఝాన్సీకి రూ.2.32 కోట్లు, సత్యనారాయణకు రూ.1.92 కోట్ల అప్పులు ఉన్నాయి. ఝాన్సీ, ఆమె భర్తకు చెరో వాహనం ఉంది. ఆమెపై కేసులు లేవు.

శ్రీభరత్ ఆస్తులు రూ.393.41 కోట్లు

విశాఖ లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న ఎం. శ్రీభరత్, ఆయన భార్య తేజస్విని పేరిట రూ.393.41 కోట్ల స్థిర, చర ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. శ్రీభరత్ వద్ద నగదు రూ.2,79,974, బంగారం 750 గ్రాములు, వెండి 51.8 కిలోలు ఉన్నాయి. చరాస్తుల విలువ రూ. రూ.16.89 కోట్లుగా పేర్కొన్నారు. తేజస్విని పేరిట రూ.22,356 నగదు, బంగారం 5.3 కిలోలు, వెండి 52.5 కిలోలు ఉన్నాయి. చరాస్తుల విలువ రూ.48.36 కోట్లుగా పేర్కొన్నారు. శ్రీభరత్ పేరిట కియా, ఆడిక్యూ 7 కార్లు ఉన్నాయి. స్థిరాస్తులకు సంబంధించి శ్రీభరత్‌కు రూ.183.95 కోట్లు, తేజస్వినికి రూ.44.20 కోట్ల విలువైన భూములు, స్థలాలు, భవనాలు ఉన్నాయి. శ్రీభరత్‌కు రూ.36.71 లక్షలు, తేజస్వినికి రూ.1.52 కోట్ల అప్పులు ఉన్నాయి.

నేడు సీతారామ కల్యాణం

సీతమ్మధార: సీతమ్మధార నార్త్ ఎక్స్ టెన్స్‌లోని శ్రీకృష్ణ మందిరం వద్దనున్న వేద సంరక్షణ సభ ప్రాంగణంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని మంగళవారం సాయంత్రంనిర్వహిస్తున్నట్లు వైదిక విజ్ఞాన విపంచి ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 24న శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం ఉంటుంది.



వంశీకృష్ణకు మద్దతు తెలుపుతున్న రజక సంఘాల ప్రతినిధులు



ఎస్‌వీపీ నగర్ ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ప్రారంభిస్తున్న దృశ్యం

పాలన సాగించడంలో వైసీపీ విఫలం

» దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ

జగదాంబ కూడలి, ఏప్రిల్ 22: జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని రజక సేవా సంఘం ప్రతినిధులు జనసేన వంశీ కృష్ణకు మద్దతు ప్రకటించారు. సోమవారం గ్రేటర్ 30, 36 వార్డుల పరిధిలోని రజక సేవా సంఘం పెద్దలు, బోడిబంగ్లా వద్ద రజక కుటుంబాల సభ్యులు అయను కలిశాయి. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు. గతంలో వైసీపీకి వీరంతా పనిచేశారు.

అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ కూటమి గెలుపునకు ప్రజలనుంచి అనుకూలత కనిపిస్తోందన్నారు. అధికార వైసీపీ పాలన సాగించడంలో విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో సమర్థమైన నాయకుడు చంద్రబాబు రాష్ట్రానికి అవసరం ఉందన్నారు. **జ్ఞానాపురం:** గ్రేటర్ 34వ వార్డులోని కొబ్బరితోట ఎస్‌వీపీ నగర్‌లో ఉన్న శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారిని దక్షిణ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సందర్శించి పూజలు చేశారు.అనంతరం భారీ అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి విజయంతో రాష్ట్రానికి మంచిరోజులు

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

మాధవధార, ఏప్రిల్ 22 ; బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి విజయంతో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెన్మెత్సవిష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ బస్టాప్ నుంచి భారీ బైకు ర్యాలీతో ప్రచారం ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన అందించే లక్ష్యంగా కూటమి పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చినట్టు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. ఎన్‌జీజీ ఓస్ కాలనీ, మురళీ నగర్, మాధవధార ఉడాకాలనీ, ఆర్అండ్‌బీ జంక్షన్ దాటి మర్రిపాలెం, 104 ఏరియా, ఊర్వశి జంక్షన్ దాటి తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, శంకరమఠం, నార్త్ బీజేపీ పార్టీ ఆఫీసు, సీతమ్మధార, సత్యం జంక్షన్ మీదుగా ప్రచారం సాగించి తెలుగుతల్లి ఫ్లైఓవరు బ్రిడ్జి వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి సనపల.వరప్రసాద్, 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల.కీర్తి, జనసేన నాయకులు సంకు.వెంకటేశ్వరరావు, ఉషాకిరణ్, వార్డుల అధ్యక్షులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విష్ణుకుమార్‌రాజు నామినేషన్

విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకర్గం నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం నామినేషన్ వేయనున్నారు. సీతమ్మధారలో ఎన్ఆర్ఐ ఆస్పత్రి వెనుక నున్న ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర చేసుకుంటూ సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆధికారి వద్దకు వెళ్లనున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు ర్యాలీగా బయల్దేరి వెళతామన్నారు.



మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

'పది'లో జీవీఎంసీ పాఠశాలల విద్యార్థుల హవా

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 22 : పదో తరగతి ఫలితాల్లో గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలనుంచి 121 మంది పది పరీక్షలు రాయగా, వీరిలో 98 మంది (81 శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం బి.లక్ష్మీ నరస తెలిపారు. చింతపల్లి భరత్‌కు 586 మార్కులు వచ్చాయన్నారు. అలాగే గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీలోని జీవీ ఎంసీ ఉన్నత పాఠశాలనుంచి 68 మంది పరీక్షలకు హాజరుకాగా, 49మంది ఉత్తీర్ణులైనట్టు హెచ్‌ఎం సన్యాసిరావు తెలిపారు. విద్యార్థి ఇ.లోకేశ్ 575 మా ర్కులు సాధించారన్నారు.586 మార్కులు సాధించిన ఎన్‌జీజీ ఓస్‌కాలనీలోని పాఠశాల విద్యార్థి చింతపల్లి భరత్ హెచ్‌ఎం. లక్ష్మీనరస, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్పీపేట పాఠశాలలో 70శాతం ఉత్తీర్ణత

కంచరపాలెం: జీవీఎంసీ కప్పరాడ హైస్కూల్‌లోనక్కా యోగేశ్వరి 589 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాల నుంచి ఈఏడాది పదోతరగతి పరీక్షలకు 115మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 106 మంది ఉత్తీర్ణులై 92.17% ఫలితాలు సాధించినట్టు హెచ్‌ఎం విజయమాళిని తెలిపారు.

ప్రతిభ చాటిన విశ్వతేజ విద్యార్థులు

అక్కయ్యపాలెం: పదో తరగతి పరీక్షల్లో తాటిచెట్లపాలెం లోని విశ్వతేజ పాఠశాలల వి ద్యార్థులు ప్రతి భ చాటారు. పరీక్షకు 25 మంది విద్యార్థులు హాజరుకాగా, మొత్తం పాసై శాతం శాతం నమోదుచేసినట్టు ప్రిన్సిపాల్ ఐ.భాస్కరరావు తెలిపారు. జి.యశస్విని 579 మార్కులు సాధించినట్టు చెప్పారు. వీరిని అభినందించారు. గత 30 ఏళ్లలో తమ వద్ద చదివిన విద్యార్థులు పలు కేంద్ర, రాష్ట్ర పభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు.



యశస్వినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కరరావు

మురళీనగర్;మాధవధార జీవీఎంసీ హైస్కూలు స్టూడెంట్ జి.తేజేశ్ 600 గాను 584 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడు. తండ్రి నారాయణ జియో కంపెనీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. మాధవధార సాయిరాంనగర్ కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఐఐటీలో చేరి తన ఉన్నత విద్యాభ్యాసం లక్ష్యంగా చదువు సాగిస్తానని ఈసందర్భంగా తేజేశ్ తెలిపారు. మాధవధార స్కూల్‌లో మొత్తం 154 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరవ్వగా 134 మంది పాసయ్యారు. జి.లావణ్య 562 మార్కులతో స్కూల్ సెకండ్ ర్యాంక్‌లో నిలిచింది. 49వవార్డు బర్మాక్యాంప్‌లోని కె.కాలనీ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 117 మంది పదో తరగతి పరీక్షలు రా యగా, 101 పాసయ్యారు. ఈ స్కూల్లో బి.నవ్యశ్రీ 573 మార్కులు సాధించారు.

సీతమ్మధార: సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని జీవీఎంసీ ఎన్ఎంసీహెచ్ స్కూల్‌లో పదోతరగతి చదువుతున్న ఉప్పాల ప్రతీక్ 580 మార్కులు సాధించాడు. పాఠశాలనుంచి 225 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 169 మంది ఉతీ ర్ణత సాధించారు. 500 పైగా మార్కులను 13 మం ది విద్యార్థులు, 450పైగా 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారని హెచ్‌ఎం రాంప్రసాద్ తెలిపారు. మధురానగర్‌లోని జీవీఎంసీ పాఠశాలలో 90 శాతం ఉతీర్ణత సాధించినట్టు హెచ్ ఎం శాంతికుమారి తెలిపారు. బి.భార్గవికి 579 మార్కులు సాధించినట్టు చెప్పారు.



నక్కా యోగేశ్వరి 589, కప్పరాడ జీవీఎంసీ పాఠశాల



చింతపల్లి భరత్ (600/586) ఎన్‌జీజీవోఎస్ పాఠశాల



తేజేశ్ 584, మాధవధార స్కూల్



ప్రతీక్ 580, ఎన్ఎంసీహెచ్ఎస్ పాఠశాల

హరగోపాల్ స్కూల్ విద్యార్థుల సత్తా

అక్కయ్యపాలెం: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీలోని హరగోపాల్ స్కూల్ విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో అ ధికమార్కులు సాధిం చారు. ఇ. ప్రవల్లిక (592), జి.నిఖిత (588) మార్కులు సాధించినట్టు పాఠశాల యాజమాన్యం తెలిపింది.



నిఖిత 588

'బాలభాను' విద్యార్థి ప్రతిభ

మురళీనగర్; 50వవార్డులోని బాలభాను స్కూలు విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు దక్కింది. రెడ్డి హేమంత్ కుమార్ 600 మార్కులకు గాను 596 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు. తండ్రి రెడ్డినాగభూషణ్ డాక్‌యార్డ్ సమీపాన ఈడీఆర్ గోడౌన్‌లో రోజు కూలీగా పనిచేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరు మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ దరి సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు ఎదుట కాలనీలో నివాసం ఉంటున్నారు. తల్లి సత్యవతి సాధారణ గృహిణి. ఈ ఫలితం సాధించిన విద్యార్థి హేమంత్ మాట్లాడుతూ, తాను ఎంపీసీ గ్రూప్‌లో ఇంటర్ పూర్తి చేసిన తర్వాత లక్ష్యం నిర్దేశించుకుంటానని తెలిపారు. ఈసందర్భంగా స్కూల్ ఛైర్మన్ ఎస్.ఎన్.రాజు, కరస్పాండెంట్ బి.ఆర్.కె. రాజు,ప్రిన్సిపాల్ శుభశ్రీ అభినందించారు.



596 మార్కులు సాధించిన హేమంత్‌కుమార్‌ను అభినందిస్తున్న బాలభాను స్కూలు యాజమాన్యం

ఘనంగా పోలమాంబ తొలేళ్లు ఉత్సవం

పెదవాల్తేరు, ఏప్రిల్ 22 : కరకచెట్టు పోలమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనం తరం భక్తులను దర్శనాలకు అనుమ తించారు. రాత్రి పెదవాల్తేరులో మద్దివారి పెద్దింట వద్ద, అమ్మవారి సదునుపట్టు వద్ద తెల్లవారుజాము వరకు తొలేళ్ల ఉత్సవం జరిగింది. అర్ధరాత్రి తరువాత రూ. 1,516 చెల్లించిన భక్తులకు తెల్లవారుజామున 2.30 వరకు అమ్మవారికి వారి స్వాహస్తాలతో పంచామృతాభిషేకం చేసుకునే అవకాశం కల్పించారు. అలాగే మంగళవారం ప్రధాన పండుగ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్టు ఈఓ శిరీష తెలిపారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

సీతంపేట, ఏప్రిల్ 22: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలి.. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయసు గల యువకుడు మృతిచెందినట్టు సమాచారం రావడంతో సీఐ ఎస్.రమేష్, ఎస్ఐ ధర్మేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెండు రోజులుగా ఇతడు మద్యం తాగి వాంతులు చేసుకుంటూ తిరుగుతున్నాడని స్థానికులు తెలిపారు. సోమవారం పడిపోయి తిరిగి లేవకపోవడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడు ధరించిన నీలం రంగు టీ షర్ట్‌పై లక్ష్మీ గణపతి యూత్ అని, ఎడమ చేతి దండపై అమ్మ అని రాసి ఉంది. మృతదేహాన్ని కేజీహెచ్‌కి మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8331041588కి సమాచారమందించాలని సీఐ కోరారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ఆధునిక సాగుతో అధిక దిగుబడులు

మహారాణిపేట, ఏప్రిల్ 22: రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ విధానాలను లాభసాటిగా వ్యవసాయం తీర్చిదిద్దుకోవాలని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వ విద్యాలయం పరిశోధనా సంచాలకులు ఎల్. ప్రశాంతి అన్నారు. నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో ఉత్తర కోస్తా మండల పరిశోధనా విస్తరణ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో మత్స్యశాఖ కూడా తగు పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కన్వీనర్ బాలు నాయక్, డాక్టర్ పీవీకే జగన్నాధరావు, కేఎస్ఎస్ నాయక్ , డాక్టర్ జో కిజుకుడెన్ తదితరులతో పాటు ఉత్తర కోస్తా వ్యవసాయ శాఖ డీఏవోలు ఉద్యావన శాఖ అధికారులు, నాబార్డు అధికారులు, పశు సంవర్ధక శాఖ, ఆత్మ అధికారులు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ- బెంగళూరు ప్రత్యేక రైళ్ల సమయాల్లో మార్పు

విశాఖపట్నం, ఏప్రిల్ 22: వేసవి ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ, ఎస్ఎంవీ బెంగళూరు మధ్య ప్రవేశపెట్టిన ప్రత్యేక రైళ్ల రాకపోకల సమయాలను సాంకేతిక కారణాలతో సవరించినట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. అయితే, కేవలం ఎస్ఎంవీ బెంగళూరు నుంచి విశాఖ వచ్చే 08550 నంబరు గల ప్రత్యేక రైలు వేళల్లో మాత్రమే మార్పు చేసినట్టు పేర్కొన్నారు

టెన్త్‌లో 91.15% పాస్

... 5వ పేజీ తరువాయి

సంవత్సరంలో 82.68 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 91.15 శాతం నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే 8.47 శాతం పెరిగింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఉత్తీర్ణతా శాతం పెరుగు దల గణనీయంగా ఉండడంతో జిల్లా ర్యాంకు పడిపోయింది.

ఎయిడెడ్ పాఠశాలల్లో 86.86 శాతం ఉత్తీర్ణత

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. గత ఏడాది 71.19 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 86.86 శాతం (15.67 శాతం పెరుగుదల) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎయిడెడ్ పాఠశాలల నుంచి 548 మంది పరీక్షలకు హాజరు కాగా, 476 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి 78 మంది పరీక్షకు హాజరు కాగా 77 మంది ఉత్తీర్ణత (98.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యాడు. గత ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో ఉంటూ పదో తరగతి పరీక్షకు హాజరైన 278 మంది విద్యార్థుల్లో 273 మంది (98.2 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 93.27 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 98.2 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇక ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది 710 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 497 మంది (70 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 213 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. గత ఏడాది 62.75 శాతం ఉత్తీర్ణత కాగా, ఈ ఏడాది 70 శాతంగా నమోదైంది.

కేజీబీవీల్లో 99.12 శాతం ఉత్తీర్ణత

కేజీబీవీల్లో ఉత్తీర్ణతా శాతం ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. గత ఏడాది 93.58 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 99.12 శాతం నమోదైంది. మొత్తంగా కేజీబీవీలు నుంచి 114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, ఒకే ఒక్క విద్యార్థి ఫెయిల్ అయ్యాడు.

మునిసిపల్ స్కూళ్ల నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 2,243 మంది విద్యార్థులు హాజరు కాగా, 1813 మంది (80.83 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 429 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. గత ఏడాది మునిసిపల్ స్కూల్స్ ఉత్తీర్ణత శాతం 64.49 కాగా, ఈ ఏడాది 80.83 శాతానికి పెరిగింది. ప్రైవేటు స్కూళ్ల నుంచి ఈ ఏడాది 17,654 మంది పరీక్షలకు హాజరు కాగా, 17,076 మంది (96.73 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 92.3 శాతం కాగా, ఈ ఏడాది మరింత పెరిగింది. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులు 207 మంది పరీక్షలకు హాజరు కాగా 201 మంది (97.1 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది 76.92 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది అది మరింత పెరిగింది. ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులు 121 మంది పరీక్షలకు హాజరు కాగా, 115 మంది (95.04 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది సాధించిన 83.62 శాతం కంటే ఇది ఎక్కువ. జిల్లా పరిషత్ హైస్కూళ్ల నుంచి 6,346 మంది పరీక్షలకు హాజరుకాగా 5,153 మంది (81.2 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది సాధించిన ఉత్తీర్ణత శాతం 65.06 కంటే ఇది ఎక్కువ.

కోల్ యార్డులన్నీ ఖాళీ..!

... 5వ పేజీ తరువాయి

రాష్ట్రానికి 9 శాతం చొప్పున రూ.180కోట్లు జీఎస్‌టీగా చెల్లిస్తుంది. నెలకు రూ.2 వేల కోట్ల అమ్మకాలపై 18 శాతం చొప్పున రూ.360 కోట్లు పన్ను చెల్లిస్తోంది. ఇంత ఆదాయం సమకూర్చే సంస్థ రెండు వారాలుగా ముడి సరుకు లేక ఇబ్బంది పడుతుంటే అటు కేంద్రం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించడం లేదు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోకుండా చోద్యం చేస్తున్నాయి.

తక్షణమే ముందుకు రావాలి: అయోధ్యరామ్

ఇది అదానీ గంగవరం పోర్టు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంటులకు సంబంధించిన సమస్య కాదని, ఈ పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది సమస్య అని ఉక్కు పోరాట కమిటీ కన్వీనర్ అయోధ్యరామ్ అన్నారు. ఇది ఆర్థిక సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉందని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ముందుకొచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వైసీపీలో కలవరం

... 5వ పేజీ తరువాయి

నియోజకవర్గాల్లో రోడ్‌షో చేస్తున్నప్పుడు కనీసం అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థిని పరిచయం చేసే ప్రయత్నం చేయకపోవడంపై పార్టీ నేతల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. బస్సు యాత్రలో భాగంగా జగన్ ప్రతి జిల్లాలో ఏదో ఒకచోట సభలో పాల్గొన్నారు. అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి, వారిని పొగుడుతూ ఓట్లేయాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లాలో కూడా సభ నిర్వహించడంతోపాటు పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. అలాంటిది రాష్ట్ర పరిపాలనా రాజధానిగా తాను స్వయంగా ప్రకటించిన విశాఖ నగరంలో మాత్రం ఎక్కడా ఒక సభ కూడా ఏర్పాటుచేయకపోవడం, నగర పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థులను కనీసం పరిచయం చేయకుండానే బస్సు యాత్రను ముగించడం పార్టీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. జనాల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో సీఎం నిరుత్సాహానికి గురై ఉంటారని, అందుకే మొక్కుబడిగా రోడ్‌షో ముగించేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పరిణామం తమ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను కలవరపాటుకు గురిచేస్తోందని వైసీపీ నేతలే పేర్కొంటున్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారం నిమిత్తం వస్తున్నారని తెలిసి నగర పరిధిలో ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులంతా చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రజల నుంచి సీఎం జగన్‌కు ఆశించిన స్థాయిలో ఆదరణ కానరాకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

సీతంపేట, ఏప్రిల్ 22: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని ఉపాధి అవకాశాలు పొందేలా తమ కళాశాల ఎల్అండ్‌టీ ఎడ్యుటెక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు బుల్లయ్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు ఇరువర్గాలుఒప్పందాల సంతకాలు చేశాయి. ఎల్అండ్‌టీ ఎడ్యుటెక్ కాలేజ్ కనెక్ట్ బిజినెస్ హెచ్ ఎంఎఫ్ ఫెబిన్, రీజనల్ మేనేజర్ మయాంక్ రంజన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దీపక్ చౌదరి ఉన్నారు.

'పది' ఫలితాల్లో 'నారాయణ' ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విశాఖ ఏజీఎం రాజ్‌కుమార్

సిరిపురం, ఏప్రిల్ 22 : విశాఖపట్నం నారాయణ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విశాఖ ఏజీఎం జి. రాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఏజీఎం కార్యా లయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు షేక్ ఫరీదా 596, ఎస్. తనుశ్రీ 592, కె. చందన 590 మార్కులు సాధించగా 28 మంది విద్యార్థులకు 580కి పైగా మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థులు ఇంటర్, మెయిన్స్, అడ్వాన్స్, నీట్‌లో కూడా మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు పేరు తీసుకురావాలని సూచించారు. తమ పాఠశాలల నుంచి 372 మంది పరీక్షలు రాయగా ప్రతి విద్యార్థి సగటున 511 మార్కులు సాధించి, శతశాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాలల రాష్ట్ర సమన్వయకర్తలు కె. శివప్రతాప్, ఎస్. రాంనరేష్, ఆర్‌ఈలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థుల విజయభేరి



596 మార్కులు సాధించిన అశ్రిత్, యుదిష్టర్‌లను అభినందిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్య ప్రతినిధులు

మహారాణిపేట, ఏప్రిల్ 22: పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరీ మోగించారు. స్టేట్ టాప్ మార్కులు 600కుగాను 598 మార్కులు ముగ్గురు, 597 మార్కులు తొమ్మిదిమంది తమ విద్యార్థులు సాధించినట్టు శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం ఎం.వి. సురేశ్ తెలిపారు. 596 మార్కులు 24 మందికి , 595 మార్కులు 55 మందికి, 594 మార్కులు 123 మందికి పైగా వచ్చినట్టు ఆయన వివరించారు. సుమారు 132 బ్రాంచీల్లో 100కి 100శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి ఎస్. శ్రీకర్ 597 మార్కులు , 596 మా ర్కులతో ఎస్. అశ్రిత్ , పల్లి యుదిస్టర్ అత్యత్తమ ఫలితాలు సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖ జిల్లానుంచి 61 మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించినట్టు చెప్పారు. రీజనల్ ఇన్‌చార్జీలు ఆలీ, రమణ, ప్రిన్సిపాల్ సూర్యనారాయణ మూర్తి, అకాడమిక్ డీన్‌లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

'పది'లో మెరిశారు

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన టెన్త్ ఫలితాలు
- గత ఏడాది కంటే అధిక శాతం ఉత్తీర్ణత

భీమునిపట్నం, ఏప్రిల్ 22 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాది కంటే ఈసారి అధిక శాతం ఉత్తీర్ణత నమోదైంది. భీమిలి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 82 శాతం ఉత్తీర్ణత వచ్చినట్టు ఎంఈఓ శివరాణి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లతో కలిపి మొత్తం 91 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 22, ప్రైవేట్ పాఠశాలలు 18 ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో 642 మంది పరీక్షలకు హాజరు కాగా 581 మంది పాసయ్యారు. వీరిలో ఏపీఆర్ఎస్ పాఠశాలకు చెందిన బండారు నైమిష 588 మార్కులు సాధించి మండలానికి టాపర్‌గా నిలిచింది. గురుకుల బాలికల విద్యాలయంలో 98.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కోడి రాంబాబు తెలిపారు. 78 మంది పరీక్షలకు హాజరుకాగా, ఒకరు ఫెయిల్ అయ్యారు. గొల్లలపాలెం కేజీబీవీ శతశాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ గంగాకుమారి తెలిపారు. పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ నుంచి 72 మంది పరీక్షలకు హాజరుకాగా 55 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 63 మందికి 46 మంది ఉత్తీర్ణత సాధించారు. భీమిలి జీవీఎంసీ హైస్కూల్‌లో 26 మందికి 21 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎండాడ : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 65 శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల నుంచి 86 మందికి 85 మంది పరీక్షలకు హాజరు కాగా 30 మంది ప్రథమ శ్రేణి, 13 మంది ద్వితీయ శ్రేణి, 13 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా 29 ఫెయిల్ అయ్యారు. ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలకు చెందిన ఎనిమిది మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు.

భీమునిపట్నం (రూరల్) : రూరల్ మండలానికి 92.07 శాతం ఉత్తీర్ణత వచ్చింది. గత ఏడాది 77 శాతం కాగా ఈసారి దాన్ని అధిగమించారు. ఈ ఏడాది తెలుగు, ఇంగ్లీషు మీడియంలో 1205 మంది పరీక్షలు రాయగా 989 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లీషు మీడియంలో 642 మందికి 581 ఉత్తీర్ణులయ్యారు. తెలుగు మీడియంలో 563 మందికి 408 మంది పాసయ్యారు. భీమిలికి చెందిన సెయింట్ ఎమ్స్ స్కూల్ విద్యార్థిని రిషితా శ్రీ 595 మార్కులు సాధించినట్టు అధికారులు తెలిపారు.

ఆరిలోవ : పాత డెయిరీ ఫారం ఆదర్శనగర్‌లో ఉన్న కృష్ణా గ్రామర్ స్కూల్ విద్యార్థి నిఖిలేష్‌కు 593 మార్కులు వచ్చాయి. శ్రీకృష్ణాపురం అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి 65 మంది పరీక్షలకు హాజరుకాగా 62 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది 95.38 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ రత్నవల్లి తెలిపారు. తోటగరువు హైస్కూల్ విద్యార్థులు 67.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల హెచ్ఎం గరిమెల్ల దుర్గా భవానీ తెలిపారు. 427 మందికి 424 మంది పరీక్షలు రాయగా 286 మంది పాసయ్యారు.

వెంకోజీపాలెం : ఏయూ ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులను వీసీ ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఆంగ్ల మాధ్యమం పాఠశాలకు చెందిన విద్యార్థిని దాక్షాయణి 584 మార్కులు సాధించింది. అలాగే పాఠశాలకు చెందిన 21 మంది 500కి పైగా మార్కులు సాధించారు. పాఠశాల నుంచి 66 మంది పరీక్షకు హాజరు కాగా 65 మంది ఉత్తీర్ణత సాధించారు. 54 మంది ప్రథమ శ్రేణిలో, 11 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను వీసీ అభినందించారు. ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాలలో 77 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 52 మంది పరీక్షలకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణులయ్యారు.

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధీనంలో నిర్వహిస్తున్న ఎస్‌డీఎస్ హైస్కూల్ శత శాతం ఉత్తీర్ణత సాధించినట్టు దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. అడివివరం జిల్లా పరిషత్ పాఠశాలలో 80.3 శాతం, సింహాచలంలోని మహాత్మా జ్యోతిబాఫూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల 97.97 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఆనందపురం/పద్మనాభం : ఆనందపురం మండలానికి 95 శాతం ఉత్తీర్ణత వచ్చింది. పద్మనాభంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 609 మంది పరీక్షలు రాయగా 595 మంది ఉత్తీర్ణులయ్యారు.

కొమ్మాది : రిక్షాకాలనీలోని అంబేడ్కర్ గురుకుల ప్రతిభా పాఠశాల నుంచి 72 మంది పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణులయ్యారు. చంద్రంపాలెం హైస్కూల్ నుంచి 909 మంది పరీక్షలకు హాజరుకాగా 692 మంది ఉత్తీర్ణులయ్యారు.

సినిమా గైడ్

- **పారిజాత పర్వం :** సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **టెనెంట్ :** శారద, విశేష్ (గోపాలపట్నం), తాతా (తగరపువలస)
- **గీతాంజలి మళ్లీ వచ్చింది :** మెలోడి, గోకుల్, శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి),
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కిన్నెర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **మార్కెట్ మహాలక్ష్మి :** శ్రీలీలామహల్, సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 24, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 26, బెండకాయలు 28, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 28, బీరకాయలు 40, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 24, క్యారెట్ 38, దొండకాయలు 30, బంగాళా దుంపలు 30, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 148, బరబటి 34, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 110, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 70, ఆగాకర 72, పొటల్స్ 64, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	411
విజయనగరం	415
శ్రీకాకుళం	415

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 11 లో..



చంద్రంపాలెంలో పూలతో గంటాకు ఘన స్వాగతం



టీడీపీలో చేరిన వారితో గంటా శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు

200 మంది టీడీపీలో చేరిక

పద్మనాభం : మండలంలోని కొవ్వాడ, పద్మనాభం పంచాయతీలకు చెందిన 150 మంది సోమవారం టీడీపీలో చేరారు. వారికి భీమిలిలోని కార్యాలయంలో గంటా శ్రీనివాసరావు కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొవ్వాడ సర్పంచ్ పొన్నకాయల రత్నం, ఉప సర్పంచ్ కోన గౌరి, కోన శ్రీను, మాజీ సర్పంచ్ కె. లక్ష్మి, కె. లోకనాథం, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వెంకునాయుడు ఉన్నారు.అలాగే పద్మనాభం నుంచి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డి. అబ్రహాంతో పాటు 15 మంది పాస్టర్లు చేరారు. సీఎం జగన్ విశాఖ పర్యటనలో ఉంటుండగానే 200 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడం గమనార్హం. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ రాష్ట్రానికి సుపరిపాలన అందించే చంద్రబాబును సీఎంగా చేయడమే లక్ష్యంగా పార్టీలో చేరుతున్నారని చెప్పారు.

మాట తప్పి.. మడమ తిప్పిన జగన్

- భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- చంద్రంపాలెం ప్రచారంలో ఘన స్వాగతం
- పూలు జల్లి, హారతులు పట్టిన మహిళలు

మధురవాడ, ఏప్రిల్ 22 : గత ఎన్నికల్లో హామీల వర్షం కురిపించి, ప్రజలను మభ్యపెట్టిన ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక ప్రతి హామీలో మాట తప్పి, మడం తిప్పారని భీమిలి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం సాయంత్రం ఆయన ఏడో వార్డు చంద్రంపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనపై ప్రజలు పూల వర్షం కురిపించి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. చంద్రంపాలెం వేపచెట్టు వద్ద గ్రామస్థుల కుల దైవానికి పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్సు అంటూ ప్రజలనెత్తిన లక్షల కోట్ల రూపాయలు అప్పుల భారం మోపారన్నారు. అమ్మఒడి పథకం పిల్లలందరికీ ఇస్తానని చెప్పి, ఒక్కరికే పరిమితం చేశారన్నారు. మద్యపానం నిషేధిస్తామని చెప్పి రెండు వందల శాతం విక్రయాలు పెంచి, నాశిరకం మద్యాన్ని అధిక ధరలకు ప్రజలకు అంటగట్టారని మిమర్శించారు. ఎన్నికలు అయిన వెంటనే సామాజిక పింఛన్ నెలకు రూ.3000 అందిస్తానని ఐదేళ్ల తరువాత ఆ మొత్తాన్ని అందించి ప్రజలను మోసం చేశారన్నారు. అభివృద్ధి అన్నది ఎక్కడా కనిపించలేదని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసిన పనులే ఇప్పటికీ ఉన్నాయన్నారు. 2014 ఎన్నికల్లో తనను నియోజకవర్గం ప్రజలు సుమారు 37 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. చంద్రంపాలెం, మధురవాడ, నగరంపాలెం, ఆర్టీసీ కాలనీ, పాతమధురవాడ, మిథిలాపురివుడాకాలనీ ప్రాంతాల్లో గంటా ప్రచారం కొనసాగింది. అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, నాయకులు పిళ్లా వెంకటరావు, పిళ్లా నరసింగరావు, కానూరి అచ్యుతరావు, పోతిన బాలాజీ, నాగోతి శివాజీ, నాగోతి సూర్యప్రకాశరావు, పోతిన నాయుడు, పోతిన ప్రసాద్, జనసేన నాయకులు నాగోతి నరసింహనాయుడు, ఆర్. కృష్ణయ్య, బీజేపీ నేత కుంటుభుక్త రామునాయుడు పాల్గొన్నారు. కాగా వాంబేకాలనీలో పలువురు గంటా సమక్షంలో టీడీపీలో చేరారు.

గంటాను కలిసిన జనసేన నాయకులు

భీమునిపట్నం (రూరల్) : మండలంలోని రేఖవానిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు టీడీపీ అభ్యర్థి గంటాను కలిసారు. సోమవారం వారంతా భీమిలి బీచ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో గంటాను కలిసి గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు.

98వ వార్డులో ప్రచారం

సింహాచలం : విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను, భీమిలి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ 98వ వార్డులో కార్పొరేటర్ నరసింహం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వార్డులోని లండ గరువులో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాసరావు, బూత్ లెవెల్ నేత లండ శ్రీనివాస్, బీజేపీ నేత బసన అప్పలనాయుడు, జనసేన వార్డు అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య ప్రభ వాహనంపై అప్పన్న

సింహాచలం, ఏప్రిల్ 22 : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారు సోమవారం సూర్య ప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. అనం తరం స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో స్వర్ణాభరణాలు, పరిమళభరిత పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి సూర్యప్రభ వాహనంపై అధిష్ఠింపజేశారు. ఆలయ విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల వేదపఠనాలు, భక్తుల కోలాటాలు, భక్తుల హరినామ స్మరణ నడుమ సింహగిరి మాడవీధుల్లో తిరువీధి వైభవంగా నిర్వహించారు.

ఘనంగా పోలమాంబ తొలేళ్లు

ఆరిలోవ, ఏప్రిల్ 22 : చినగదిలి పోలమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం అమ్మవారి ప్రతిమను బుట్టలో పెట్టి ఊరేగించారు. మంగళవారం ప్రధాన పండుగ జరగనుంది.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

భీమునిపట్నం, ఏప్రిల్ 22 : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను సబ్ రిజిస్ట్రార్ వి. తులసీదాస్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న కల్యాణోత్సవాల్లో నేడు

సింహాచలం, ఏప్రిల్ 22 : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, ఉదయం 6.30 నుంచి 8 వరకు పూర్ణాహుతి, మంగళా శాసనం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, తిరువీధి సేవ, చక్ర స్నానం చేయనున్నారు. 8 నుంచి భక్తులకు దర్శనాలు, 11.30 నుంచి 12.30 వరకు మహా నివేదన జరగనుంది. ఈ సందర్భంగా భక్తులకు దర్శనాలు నిలుపుదల చేస్తారు. రాత్రి 7 నుంచి ఆరాధనలు, హోమాలు, నివేదన, మృగయోత్సవం (దొంగదోపు), అశ్వ వాహనంపై తిరువీధి, ధ్వజావరోహణం జరిపి రాత్రి 11 గంటలకు కవాట బంధనం చేస్తారు. ఈమేరకు ఆలయ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు.

భీమిలిలో ఆరు నామినేషన్లు

భీమునిపట్నం, ఏప్రిల్ 22 : భీమిలి అసెంబ్లీ స్థానానికి సోమవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. నలుగురు అభ్యర్థులు ఆరు నామినేషన్లు వేశారన్నారు. బహుజన సమాజ్‌వాది పార్టీ బీఎస్పీ అభ్యర్థిగా భాగం గోపాలరావు నామినేషన్ వేయగా, స్వతంత్ర అభ్యర్థిగా కూడా మరో నామినేషన్ అందించారన్నారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థిగా విశాఖ నగరానికి చెందిన నందికోళ్ల సంధ్య, అడ్డాల స్వప్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, ఐఎన్‌సీ అభ్యర్థిగా అడ్డాల వెంకట వర్మరాజు నామినేషన్లు వేశారు. ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు 12 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు.

వైసీపీ పాలనలో ప్రతి ఇంట్లో సంతోషం

- భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి
- బక్కన్నపాలెంలో ఎన్నికల ప్రచారం
- తనకు మరో అవకాశం ఇవ్వాలని అభ్యర్థన

కొమ్మాది, ఏప్రిల్ 22 : వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రతి ఇల్లు సంతోషంగా ఉందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాత్రి ఆరో వార్డు బక్కన్నపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని బక్కన్నపాలెం నుంచి పీఎం పాలెం వెళ్లే రహదారికి మోక్షం కల్పించామని చెప్పారు. మధురవాడ పరిసర ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు.రోడ్లు, పార్కులు వంటి వాటిని త్వరితగతిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అర్థం లేని ఆరో పణలు చేస్తున్నారని, కానీ ప్రజలు జగన్ అందించిన సంక్షేమ పథకాలను మరచిపోలేర న్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతిన మూర్తిబాబు, ఎల్లాజీ, పోతిన ప్రసాదు, రోసిరెడ్డి, బొట్టా అప్పలరాజు పాల్గొన్నారు.



ముత్తంశెట్టిని కలిసిన కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలీవర్‌రాయి



వృద్ధుడికి సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అవంతి గెలుపుకు కృషి చేస్తా

భీమునిపట్నం : భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపునకు కృషి చేస్తానని కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలీవర్ రాయి ప్రకటించారు. సోమవారం ఆయన అవంతి క్యాంప్ కార్యాలయానికి వచ్చి ముత్తంశెట్టిని కలిసారు. గతంలో జనసేన నాయకుడిగా వున్న ఆలీవర్ రాయి ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు.ఈ సందర్భంగా అవంతిని కలిసారు. ఉన్నత విద్యావంతులు, కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలీవర్‌రాయిని ఎమ్మెల్యే అభినందిస్తూ, పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును ఆయన కూడా దుశ్శాలువ కప్పి సన్మానించారు.

సీఎం రోడ్ షో విజయవంతం చేయండి

మధురవాడ : ముఖ్యమంత్రి జగన్ రోడ్ షోను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఆయన మధురవాడ వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం 9 గంటలకు పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద నుంచి రోడ్‌షో ప్రారంభమవుతుందన్నారు. అక్కడ నుంచి ఆనందపురం చేరుకొని చెన్నాస్ కన్వెన్షన్ హాల్ వద్ద సోషల్ మీడియా కార్యకర్తలతో మాట్లాడుతారన్నారు. తగరపువలస మీదుగా జొన్నాడ చేరుకొని అక్కడ మధ్యాహ్న భోజనం తరువాత బొడ్డవలస మీదుగా 3.30 గంటలకు చెల్లూరు వద్దకు చేరుకొని బహిరంగ సభలో మాట్లాడతారన్నారు.



బలరాంనగర్ సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

సంక్షేమ పాలనకు కేరాఫ్ వైసీపీ : ఎంవీవీ

పెదవాల్తేరు, ఏప్రిల్ 22 : ప్రజా సంక్షేమ పాలనకు వైసీపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ అని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి ఆయన 19వ వార్డు పెదజాలారిపేటలో వైసీపీ నాయకుడు జీవీ రామచంద్రరావు సమక్షంలో నిర్వహించిన సభలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి, చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో పెను మార్పులు చేసి పాలనలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. విద్యాభివృద్ధికి, గృహ కల్పనకు అలసత్వం లేకుండా నిధులు మంజూరు చేశారని తెలిపారు. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థల ద్వారా రాష్ట్ర ఖ్యాతిని దేశ వ్యాప్తం చేశారన్నారు. వృద్ధులకు ప్రతి నెలా ఠంచన్‌గా పింఛన్, అ మ్మ ఒడి, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, వాహనామిత్ర, ఆసరా, తదితర సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో నిలిచిపోయారని చెప్పారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, వాసుపల్లి జానకీ రామ్, బుల్లి తెర నటుడు జోగినాయుడు, తలారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలనకు మళ్లీ ఆశీర్వదించండి

మద్దిలపాలెం : అవినీతి లేని పాలనతో అనేక సంక్షేమ పథకాలు అందించిన వైసీపీని మళ్లీ ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కోరారు. 22వ వార్డు బలరాంనగర్‌లో సోమవారం నిర్వహించిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో జగన్ విశ్వసనీయమైన పాలన అందించారన్నారు. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచారన్నారు. పదిహేనేళ్లుగా అభివృద్ధి చేయని వెలగపూడి రామకృష్ణను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. అనంతరం ఎంవీవీని గ్రామ పెద్దలు సత్కరించి, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్, నాయకులు పాల్గొన్నారు.



19వ వార్డులోని పెదజాలారిపేటలో పాదయాత్ర చేస్తున్న ఎంవీవీ, తదితరులు

టెన్త్ విద్యార్థినికి వెలగపూడి అభినందనలు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 22 : తండ్రి కూలి పని, తల్లి గృహిణి. వారి కష్టాన్ని అర్థం చేసుకున్న చిన్నారి పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి అటు తల్లిదండ్రులకు, ఇటు గురువులకు పేరు తెచ్చి పెట్టింది. 15వ వార్డుకు చెందిన డొంకా శ్రీను, డొంకా సన్యాసమ్మ కుమార్తె సుమా వార్డులోని ఓ ప్రైవేటు స్కూల్‌లో చదువుకుని టెన్త్‌లో 577 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈమేరకు ఎమ్మెల్యే వెలగపూడి సోమవారం ఆయన తన కార్యాలయంలో బాలికను శాలువతో సత్కరించి, అభినందించారు.

15వ వార్డులో...

వెలగపూడి రామకృష్ణబాబును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ 15వ వార్డులో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. రోడ్డుపై వాకింగ్ చేస్తున్న పాదచారులకు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందిస్తూ..ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, మళ్ల రవికుమార్, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : వచ్చే ఎన్నికల్లో తూర్పు టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెలగపూడి సతీమణి సుజన కోరారు. సోమవారం ఆమె పెదవాల్తేరు కేడీపీఎం స్కూల్ ప్రాంతం, ఈస్టుపాయింట్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ కరపత్రాలను ఇంటింటికి పంచి, వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ రాధిక సుమా, పీతల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



బాలికను అభినందిస్తున్న వెలగపూడి